మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే కాలేరు కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

మైనార్టీల సంక్షేమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ అన్నారు. అంబర్‌పేటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మైనార్టీస్ స్మశాన వాటికలో బోర్ వెల్ పనులను బుధవారం పరిశీలించిన అనంతరం మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డివిజన్‌లో ప్రభుత్వపరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యే సొంత నిధులతో డివిజన్ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, కె.రామారావు యాదవ్, రాగుల ప్రవీణ్ పటేల్, ఎండి అతిక్, ఆకుల మల్లేష్, సురేష్ ముదిరాజ్, మహ్మద్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

మహిళలకు డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సికింద్రాబాద్‌లో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలకు తాము శక్తి వంచన లేకుండా ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నామనీ, మహిళల స్వావలంభనకు కృషి చేస్తున్నామని బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో మహిళా పొదుపు సంఘాల కార్యకలాపాలు పురోగతి ప్రస్థానంలో సాగుతున్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధనగర్ డివిజన్లలోని సుమారు 19 వందల సంఘాలకు రూ.20.32 కోట్ల మేరకు రుణ సదుపాయాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు జరిపామని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు తాము కల్పిస్తున్న ప్రాధాన్యతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువే

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలకు సహనం, ఓర్పు ఎక్కువేనని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు విజయలక్ష్మి, యూసీడీ సౌజన్య, జాయింట్ కమిషనర్లు ఉమాప్రకాష్, శశిరేఖ, జోనల్ కమిషనర్ మమత, సెక్రెటరీ లక్ష్మి, డిప్యూటీ కమిషనర్ మంగతయారు, మహిళా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, శానిటరీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు లక్ష్య సాధనలో వెనకడుగు వేయకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా లక్ష్యాన్ని చేరేవరకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్, ఆసరా పింఛన్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలు కల్పించారన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే నేరుగా తనను గానీ, డిప్యూటీ మేయర్‌ను సంప్రదిస్తే కచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఎక్కడైనా వేధింపులకు గురైతే మహిళల కోసం షీ-టీమ్స్ కూడా ఉన్నాయని మేయర్ తెలిపారు. హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మహిళా శానిటరీ వర్కర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలోని 30 సర్కిళ్లలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల్లో ఒక్కో సర్కిల్ నుంచి ఒక మహిళా వర్కర్‌ని ఉత్తమ మహిళా వర్కర్‌గా ఎంపిక చేసి అవార్డు ఇచ్చి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళా శానిటరీ వర్కర్ల ఆరోగ్య విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పారిశుధ్య మహిళా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ మహిళలను సన్మానించుకోవడం వల్ల ముందు తరాల వారిని చైతన్యవంతులను చేయడానికి తోడ్పతుందన్నారు. ఆరోగ్యం అనే కొత్త కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జోనల్ కమిషనర్ మమత మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని మొదటగా మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారని గుర్తు చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అనంతరం జీహెచ్ఎంసీ ఆవరణలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు.

సీపీఆర్ఓ సెక్షన్ మహిళా ఉద్యోగులకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ సీపీఆర్ఓ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు సీపీఆర్ఓ మహమ్మద్ అలీ ముర్తుజా, ఏఎంసీ జీవన్‌కుమార్‌తో కలిసి సన్మానించారు. సన్మానించిన వారిలో సూపరింటెండెంట్‌లు డి. శైలజా, పద్మ, ఓఎస్. కె.లతను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మోసిన్, రోహిత్, రమేష్, ఆనంద్, మహమ్మద్ తౌఫిక్, యాదగిరి, శ్రీను, నరేందర్, నర్సింగ్, మహేందర్, అంజయ్య పాల్గొన్నారు.



ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలంతా సంఘటితమై పోరాటం చేయాలని సీఐటీయూ నగర అధ్యక్షులు కుమార్, శ్రామిక మహిళా కన్వీనర్ వాణి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా గంటకు ఆరుగురు మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. పట్టపగలు దేశ రాజధాని ఢిల్లీలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని 20 ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నా ఆమోదానికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించాలనీ, సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వైన్ షాపులను తగ్గిస్తామని ఎక్కడా చెప్పడం లేదన్నారు. వీధికో మద్యం షాపు ఏర్పాటు చేసే విచ్చలవిడిగా మద్యం సంఫరా చేస్తున్నారని చెప్పారు. తాగుడుకు బానిసై మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. మద్యపానానికి వ్యతిరేకంగా మహిళలు కలిసి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి అశోక్, ఎస్ శ్రీనివాస్, రిజ్వానా, పద్మ, అమృత, అనిత, కృష్ణ, రేష్మ పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈఎన్‌టీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ అన్నారు. బుధవారం కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జయ మనోహరి, డాక్టర్ ఆనంద చారి, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌చ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ అమిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి దేవి, హెడ్ నర్స్‌లు గౌరీదేవి, హనీష్ ఫాతిమా, సోషమ్మ, అనురాధ, రమణ, స్టాఫ్ నర్సులు ప్రశాంతి, నిర్మల, మరియమ్మ, పుష్పలత, సుజాత, బాల నక్షత్రం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : సీఐటీయూ సెంట్రల్ సిటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో/అంబర్‌పేట

హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కాచిగూడ రైల్వే స్టేషన్ హౌస్ కీపింగ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బుధవారం కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఉన్న కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లు మార్చి 8 గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిని ప్రవేశపెట్టిందన్నారు. కార్మికులను ఎప్పుడంటే అప్పుడు తొలగించే స్వేచ్ఛను యజమానులకు అప్పగించి అదానీ, అంబానీ వంటి కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకులు ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఎల్ఐసీ, బ్యాంకులు, రైల్వే తదితర సంస్థ లను నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రయివేట్ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నదనీ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా నట్టేట ముంచుతున్నదన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని విద్యుత్ సవరణ బిల్లులో పెట్టి రైతాంగానికి ద్రోహం చేస్తున్నదని చెప్పారు. తన ప్రజా వ్యతిరేక విధానాలను మరుగునపరచడానికి ప్రజల మధ్య కులం పేరుతో, మతం పేరుతో ఘర్షణ సష్టించి తన పబ్బం గడుపుకుంటున్నదన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఈనెల 15వ తేదీ నుండి 29వ తేదీ వరకు బస్తీ స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న సభలు, సమావేశాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి ఎస్.శ్యామలీల, నాయకులు శ్రీనివాస్, గంగారామ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్ట మహిళా సంఘం ఆఫీస్ వద్ద బుధవారం మహిళా దినోత్సవం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజమ్మ, లలిత, సీహెచ్ వసంత, స్వరూప, అలేఖ్య మాట్లాడుతూ సమాజంలో సగభాగమైనా మహిళలకు అన్నిటిలో ఇప్పటికీ వివక్షత జరుగుతూనే ఉందన్నారు.అన్ని రంగాల్లో ముఖ్యంగా ప్రస్తుతం చదువులతో అమ్మాయిలే ర్యాంకుల్లో ముందంజలో ఉంటున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అన్ని రంగాల్లో సేవ చేస్తున్న హత్యలు, లైంగిక దాడులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల ప్రేమ గౌరవం పెరగకపోతే సమాజం మనుగడ, సాగదు అన్నారు. తల్లి, చెల్లి, అక్క, వదిన అనే చుట్టరికం గౌరవానికి ప్రతీకలు అన్నారు.

సంతాన లేమి ప్రధాన సమస్య కాకూడదు



నవతెలంగాణ-అంబర్‌పేట

మెహిదీపట్నంలోని మామ్ ఐవీఎఫ్ ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సినీ నటి, బిగ్ బాస్ ఫేమ్ హిమజ హాజరై మామ్ ఐవీఎఫ్ సీఈఓ, వ్యవస్థాపకులు డాక్టర్ పూర్ణిమ దుర్గా, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరిచారితో కలిసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా నటి హిమజ మాట్లాడుతూ చాలా మంది మహిళలు వారి విధానాల్లో 100శాతం విజయం సాధించినందుకు కృషి చేసిన ఐవీఎఫ్ బందాన్ని అభినం దించారు. ప్రసూతి సమస్యలతో బాధపడుతున్న మహిళ లను ఆమె మరింత ప్రోత్సహించారు. కుటుంబ విషయాల్లో సంతానం లేని సమస్య ప్రధాన సమస్య కాకూడద న్నారు. సంతానం లేని జంటలందరినీ ఐవీఎఫ్ చికిత్సకు వెళ్లమని ఆమె ప్రోత్సహించారు. మామ్ ఐవీఎఫ్ రీసెర్చ్ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణిమ దుర్గా మాట్లా డుతూ మామ్ ఐవీఎఫ్ ప్రసూతి కేసుల్లో 100శాతం ఫలితంతో దక్షిణాదిలోని అన్ని ఐవీఎఫ్ సెంటర్‌ల నుంచి ప్రేక్షకులకు భిన్నంగా నిలిచిందని చెప్పారు. మామ్ ఐవీఎఫ్‌రీ సెర్చ్ సెంటర్ నగరంలోని ఉత్తమ సంతానో త్పత్తి కేంద్రాల్లో ఒకటి అనీ, సంతానం లేని అనేక జంటల కు వారి కలలను ప్రతిష్టాత్మకమైన వాస్తవికతగా మార్చ డం ద్వారా విజయవంతంగా చికిత్స చేస్తోందని మామ్ ఐవీఎఫ్ సీఈఓ డా.హరి కాంత్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రంగాల్లో అత్యంత సమర్థవంతమైన పద్ధతులతోపాటు పరిశ్రమ ప్రముఖుల జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా సంతానోత్పత్తి ప్రదేశంలో వైద్యుల క్షితిజాన్ని విస్తరించే లక్ష్యంతో వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

రాజకీయాల్లో పెరుగుతున్న మహిళల స్థానం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

దేశంలో బలమైన మహిళ రాజకీయ ప్రముఖులతో భారత రాజకీయాల్లో మహిళల స్థానం రోజురోజుకూ పెరిగిపోతున్నదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. లోయర్ ట్యాంక్ బండ్ శెట్టిబలిజ సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీఆర్‌కె ఈవెంట్స్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వక్లాభరణం కృష్ణమోహన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్లమెంటులో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి మహిళా రిజర్వేషన్ బిల్లు ఎగువ దిగువ సభలో ప్రవేశపెట్టబడిందనీ, బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందనీ, లోకసభలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఈవెంట్‌ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈవెంట్ నిర్వాహకులను అభినందిస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, మహిళా సంఘం నేతలు గంగాపురం పద్మ శ్రీదేవి, సీత, సంఘ సేవకులు మినియం బాబు, ఈవెంట్ నిర్వాహకుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈఎస్‌సీఐలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'డిజిటల్ ఇన్నో వేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ' అనే థీమ్ రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ ప్రెసిడెంట్, ఈస్కీ ఇండిపెండెంట్ డైరెక్టర్ కరుణాగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజెనిక్ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రణీతారావు, ఈస్కీ డైరెక్టర్ జి.రామేశ్వర్‌రావు, ఎస్‌పీజీఎస్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, చీఫ్ ఏఅండ్‌పీ లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాధాన్యత గురించి కరుణాగోపాల్, ప్రణీతారావు, రామేశ్వర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీజీఎల్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అంజలిరాయ్, కన్సల్టెంట్ శిరీష, పవర్, ఎనర్జీ డివిజన్ హెడ్ విద్యాసాగర్, వి.నాగేశ్వర్‌రావు, కె.శారదాదేవ, తదితరులు పాల్గొన్నారు.

'స్టార్'లో ఫెలిసిటేటెడ్ కిడ్నీ డోనర్స్ అండ్ ఎక్స్‌క్లూజివ్ కిడ్నీ స్క్రీనింగ్ ప్యాకేజీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా స్టార్ హాస్పిటల్స్ వారు ఫెలిసిటేటెడ్ కిడ్నీ డోనర్స్ అండ్ ఎక్స్‌క్లూజివ్ కిడ్నీ స్క్రీనింగ్ ప్యాకేజ్' ప్యాకేజీని ప్రకటించారు. సమాజంలో పెరుగుతున్న దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది రోగులకు అనుకూలమైన ధరలో ప్రముఖ నెఫ్రాలజిస్టులతో సమగ్ర రోగనిర్ధారణ పరీక్షలు, సంప్రదింపులను అందిస్తుంది. కిడ్నీ సంబంధిత వ్యాధులను నివారించడానికి ప్రజలను ప్రోత్సహించడమే ఈ ప్యాకేజీ లక్ష్యంగా పని చేస్తుంది. హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ గంధే శ్రీధర్ మాట్లాడుతూ, "ఈ ప్రత్యేకమైన రోజున, మేం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని మాత్రమే కాకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నాం. కిడ్నీ దాతలలో ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. కిడ్నీ దానం అనేది ప్రాణాలను రక్షించే శక్తిని మనం నమ్మాలన్నారు.

ఓయూ గ్రంథాలయానికి గ్రూప్స్ పుస్తకాలు అందజేత



నవతెలంగాణ-ఓయూ

మేడ్చల్ డిప్యూటీ తహశీల్దార్‌గా చేస్తున్న పైళ్ల నవీన్ రెడ్డి రాసిన "తెలంగాణ చరిత్ర " "భారత దేశ చరిత్ర " అను పోటీ పరీక్షలకు సంబంధించి తెలుగు, ఇంగ్లీషు మీడియం పుస్తకాలను బుధవారం ఓయూలో డా.బి.ఆర్.అంబేద్కర్ గ్రంథాలయానికి, యచ్‌ఆర్‌డిసి కార్యాలయనికి ఓయూ వీసీ ప్రొ.రవీందర్ సమక్షంలో ఈ 120 పుస్తకాలు అందజేశారు. ఈ రెండు పుస్తకాలు ఓయూలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ ఐతున్న విద్యార్థులు ఎంతో ఉపయోగపడుతుందని ఓయూ వీసీ అన్నారు. ఈ పుస్తకాలు గ్రూపు 1, 2, 3,4, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఎల్, జేఎల్‌తో పాటు రాష్ట్రంలో నిర్వహించనున్న అన్ని పోటీపరీక్షలకు ఎంతగానో వారికి ఉపయోగపడుతాయిన తెలిపారు. ఇటీవల ఈ పుస్తకాలకు ఎంతగానో ఆదరణ లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యచ్‌ఆర్‌డిసి డైరెక్టర్, డీన్ ప్రొ.కె.స్టీవెన్ సన్, కో-ఆర్డినేటర్ డా.పి.మురళీధర్ రెడ్డి, లైబ్రేరియన్ డా.ఎ.ఎస్. చక్రవర్తి, నవీన్ రెడ్డి, గైడ్ ప్రొ.ఎ.భాస్కర్ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ డివిజన్‌లోని జ్ఞాని జైల్ సింగ్ నగర్‌లో బుధవారం షార్ట్ సర్క్యూట్ కావడంతో రేకుల నివాసంలో మంటలు చెలరేగి నివాసం దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్ రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అంతకుముందు స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ వారిని పరామర్శించి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానని హామీఇచ్చారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

మహిళలపై వేధింపులు జరుగుతున్నాయనీ, వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు అన్నారు. బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీహెచ్ హాజరై జీహెచ్ఎంసీ మహిళా కార్మికులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, జె.సత్తిబాబు, జి.లక్ష్మణ్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోత రోహిత్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ స్పోక్ పర్సన్ ఎస్సీ క్రాంతి కుమార్. గ్రేటర్ హైదరాబాద్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు అజిత్ యాదవ్ పాల్గొన్నారు.





అడిక్‌మెట్ : మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తాం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు మహిళా దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ డివిజన్‌లోని వార్డ్ ఆఫీసులో డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ ఎమ్మెల్యే పాల్గొని పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లకు, డాక్టర్లను శాలువాతో సత్కరించి, వారికి స్వీట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, డివిజన్ కార్యదర్శి పోతుల శ్రీకాంత్, మాజీ చైర్మన్ మాచర్ల పద్మజ, బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, మారిశెట్టి నర్సింగ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, పున్న సత్యనారాయణ, గుండు జగదీష్, వెంకటేష్, దేవయ్య, గడ్డమీద శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొన్నారు.

ఓయూ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి మహిళా దినోత్సవ సందర్భంగా శాలువతో పురస్కరించి అక్కడే ఉన్న పేద మహిళలకు శాలువాలతో తస్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శంకర్, నాను నాయక్, రాజ్ కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.





ఓయూ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు ఆధ్వర్యంలో మహిళలను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ శేషు, జలంధర్, ప్రవీణ్, శ్రీనివాస్, రీసెర్చ్ స్కాలర్స్ మాధవి సుమలత, పరుశురాం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అంబర్‌పేట : మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేష్, సీనియర్ నాయకులు టి.పల్లవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట : మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం అంతర్జాతీయ మహిళల దినోత్సవని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల దినోత్సవం వేడుకలో పాల్గొన్న గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్,రాజు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ కాచిగూడ ఇన్చార్జి డాక్టర్ శిరీష యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, బబ్లు, అంటో, తదితరులు పాల్గొన్నారు.





బాలానగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కమిటీ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు సుజాత గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలా నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సరళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి దాదాపు 30 మంది మున్సిపల్ పారిశుధ్య మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్ని సంఘాలలో పనిచేసే గుర్తింపు ఉన్న మహిళలను సన్మానించారు. షాహెద, కవిత , రేణుకా గౌడ్, స్వాతి, సురేఖా రెడ్డి, పారిజాతం, సుధ, భారతి, విజయ, లక్ష్మి ప్రసన్న ,శివాని, సులోచన అరుణ ,నిర్మల సీనియర్ నాయకులు కృష్ణమూర్తి మహ్మద్ ఖాజా, నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, బుల్లెట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోదరుడు దొడ్ల రాజేందర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహంపై పుష్ప గుచ్ఛం ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియచేసి నివాళ్లర్పించారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దొడ్ల రామకష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్, శివరాజు గౌడ్, భాస్కర్ రెడ్డి, మోజేశ్, రాజేష్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మాక్స్ కార్మికులకు
న్యాయం జరిగే వరకు వారి వెన్నంటే ఉంటా



- బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్
- 10వ రోజుకు చేరిన కార్మికుల దీక్ష

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గల సూపర్ మాక్స్ పరిశ్రమలో గత ఎనిమిది నెలలుగా వేతనాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా యజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమని బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, కార్మిక నాయకులు ముద్దాపురం మదన్ గౌడ్ ధ్వజమెత్తారు. కార్మి కులకు న్యాయం జరిగేంత వరకు వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. బుధ వారం కంపెనీ ఆవరణలో చేస్తున్న 10వ రోజు చేరుకున్న సందర్భంగా, అలాగే మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా కార్మికులు నాగలక్ష్మి, స్వప్న, నలిని ,విజయరాణి నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ మేరకు ముందపురం మదన్ గౌడ్ పాల్గొని వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ... గత నాలుగు దశాబ్దాలుగా వెయ్యికి పైగా కార్మికులు పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడినా ఇప్పుడు నిర్లాక్షణంగా వారిని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పరిశ్రమ మీద ఆధారపడి ఎంతోమంది కార్మికులు జీవిస్తు న్నారని వారిని వారి కుటుంబాలను రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. బాలానగర్, గాంధీ నగర్ , జీడిమెట్ల పారిశ్రామిక వాడల్లో అతిపెద్ద పరిశ్రమగా సూపర్ మాక్స్ పరిశ్రమ ఉందన్నారు. యజమాన్యం లాభ పేక్ష కోసం ఇన్నాళ్లు పని చేయించుకొని ఇప్పుడు కార్మికుల కడుపు మీద కొట్టడం సబబు కాదని తెలిపారు.కార్మికుల పక్షాన బీఆర్ ఎస్‌కేవీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. లేని పక్షంలో జీడిమెట్ల పరిశ్రమగా వాడలో అన్ని యూనియన్ లను కలుపుకొని పరిశ్రమ ఆవరణలో పెద్ద ఎత్తున ఆందో ళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ఎంఎస్ బీఆర్ఎస్కెవి, సీఐటీయూ ప్రధాన కార్యదర్శులు, ఐ ఎస్ రావు , లక్ష్మారెడ్డి, ఈశ్వర్ రావు , కార్మిక నాయకులు సురేష్, గుట్ట రాజు, వీరస్వామి, ఎల్ వెంకటేష్ ,రవీందర్, వనమా శ్రీనివాస్, వి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి దీక్షలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే పురోభివృద్ధి

- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో గల కార్పొరేటర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్‌తోపాటు ఆయన సతీమణి కొలుకుల శశికళ హాజరై మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ పురుషులతో సమానంగా ముందుకెళ్తున్నారన్నారు. మహిళలు అభివద్ధి సాధిస్తే ఆ కుటుంబం ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అవి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు . బీఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, నాయకులు సత్తిరెడ్డి, విట్టల్ ముదిరాజ్ ,సునీల్, విగ్నేష్, గణేష్, జగద్గిరిగుట్ట డివిజన్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్ , ఎంఢ్రి సువర్ణ, శాంతి కుమారి ,జ్యోతి,పద్మ, లక్ష్మీ నాయక్, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం షాపూర్ నగర్ లోని ఎంజేఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విభిన్న రంగాలలో సేవలందిస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ మహిళా ఆత్మస్థైర్యంతో ఎంతటి ఒడిదుడుకులు ఎదురైన వాటిని ఎదుర్కొంటూ ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని సమాన ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. మహిళల రక్షణ అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం నియోజకవర్గం లోని 150 మంది మహిళా డాక్టర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎం లు, ఫార్మాసిస్ట్ లు , ఎల్టీలు, ఆశా వర్కర్లు, అటెండర్ లను చింతల్ లోని తన కార్యాలయం వద్ద ఘనంగా శాలువలతో సత్కరించి మొమెంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కార పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అనేక సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఐఏఆర్ఈ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు కళాశాల విద్యార్థినుల, మహిళా అధ్యాపకుల సన్మానాల మధ్య కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లతాశంకర్ హెచ్ఆర్ ప్రొఫెషనల్, కృపాల నూనె ఎంట్రాప్రీనీయర్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని , మహిళామణులు తామెంచుకున్న అన్ని రంగాలలో రాణించాలన్నారు, సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థినిలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికతో చదివితే పక్కాగా కొలువు సాధించి అత్యున్నత స్థాయికి ఎదుగుతారన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువుతోపాటు రాజకీయ, సామాజిక ,రంగాల్లో రాణించాలన్నారు. ఎంచుకున్న రంగాల్లో అడ్డంకులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. అన్ని రంగాలలో పురుషులతోపాటు సమానంగా ముందుకు వెళ్లాలన్నారు, మహిళలపై జరుగుతున్నటువంటి లైంగిక దాడులను అందరం కలిసి ప్రతిఘటించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్ వి. నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలకు మహిళలకు ప్రత్యేక స్థానం గౌరవం ఇస్తున్నామన్నారు, సమ సమాజంలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు,అనంతరం ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి రాజశేఖర్ రెడ్డి కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. సత్తిరెడ్డి ,కళాశాల ట్రెజరర్ బి .రాజేశ్వరరావు , అధ్యాపకురాలు శిరీష, అధ్యాపకులు విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

- కుత్బుల్లాపూర్ ప్రయివేటు పాఠశాలల సంఘం అధ్యక్షురాలు వనజ అశోక్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు ప్రతి రంగంలో ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని అప్పుడే సమాజాభివృద్ధి సిద్ధిస్తుందని కుత్బుల్లాపూర్ మండల ప్రయివేటు పాఠశాలల సంఘం(ట్రస్మ)అధ్యక్షురాలు, అశోక్ మెమోరియల్ చాణిక్య హై స్కూల్ చైర్మెన్, కరస్పాం డెంట్, అల్వాల వనజ అశోక్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. 'ఆకాశంలో సగం... అవకాశాల్లో సగం.. అన్నింట సగం అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకుం టున్నాం. కానీ విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ... ఎందరో మహిళా మణులు చరిత్రలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నారు. మహిళల స్థితిగతులు బాగుపడందే సమాజం అభివృద్ధి చెందదు."ఏ పక్షి అయినా ఒక్కరేక్కతో ఎగరలేదు" అన్న వివేకా నందుని మాటలు స్మరిస్తూ జయహెూ... జనయిత్రీ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శుభాకాంక్షలు తెలుపుకుంటూన్నాం. సమ సమాజంలో అన్నీ మారుతున్నాయి మహిళల ఆలోచన ధోరణి తప్ప. అయితే సమాజంలో కొందరు మహిళలు ఆత్మగౌర వంతో ,స్వశక్తి,తో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకో గలిగే ఉన్న స్థితికి చేరుకొని, స్త్రీ శక్తి అంటే ఏంటో ప్రపం చానికి తెలుపుతూనే ఉన్నారు. పురుషులకు దీటుగా విజ యాలు సాధిస్తున్నారు. కానీ ఎక్కడ చూసినా మహిళలు, నయావంచనకు గురవుతూనే ఉన్నారు. ఎన్ని చట్టాలు మారినా మహిళలపై ,యువతులపై అఘాయిత్యాలు ,దారుణాలు, హత్యలు, నేటికీ నిత్య కత్యమైనాయి. నిందితులకు కఠిన శిక్షలు పడినా మార్పు రావడం లేదు. వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. మహిళలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలు అధిగమిస్తూ అడుగు ముందుకు వేయాలి' అన్నారు.

ఎంఎన్‌జే డైరెక్టర్ డాక్టర్ జయలతకు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయల తని టీఎన్జీవోస్ హైదరాబాద్ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి యూనిట్ ప్రెసిడెంట్ అరుణ జ్యోతి, సెక్రటరీ బోడ శివ కుమార్, కోశాధికారి కొమ్ము చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు జగన్, శివ, సునీత ఘనంగా సన్మానించారు.

మహిళలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ తోటలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు మగవారికి ధీటుగా అద్భుతమైన ఫలితాలు సాధి స్తారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళ లకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, అంతేకాకుండా మహిళా దినోత్సవం కానుకగా రూ. 750 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక సాధికారత కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే మహిళలకు శిక్షణా తరగతులు ప్రారంభించి తన సొంత నిధులతో కుట్టు మిషన్లు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు సి.హెచ్ సత్యనారాయణ డివిజన్, అధ్యక్షుడుఅంబటి శ్రీనివాస్, సత్యం, తిరుపతి పాల్గొన్నారు.

మహిళలు ఆత్మ రక్షణతో ముందుకు వెళ్లాలి

- ప్రముఖ సీనియర్ న్యాయవాది పుష్పలత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రస్తుత సమాజంలో మహిళలు, యువతులు ఆత్మరక్షణతో ధైర్యంతో. ముందు కెళ్లాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది పుష్పలత తెలిపారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని కూకట్‌పల్లిలోని కమల ప్రసూన నగర్‌లో గల ఆమె కార్యాలయంలో నవతెలంగాణతో మాట్లాడా రు... 'ముందుగా యావత్ మహిళా ప్రపం చానికి ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మన దేశంలో పటిష్టమైన చట్టాలు, న్యాయ వ్యవస్థ ఉన్నా కూడా మానవ మృగాల పాశవిక దాడులు రోజురోజుకు తీవ్రతరమ వుతున్నాయి. ప్రతీరోజు ఎక్కడో చోట మహిళలు లైంగిక దాడులకు, దారుణ హత్యలకు బలవుతూనే ఉన్నారు. తాజాగా జరిగిన మెడికో ప్రీతి మతి సంఘటన నన్ను పూర్తిగా కలిసివేసింది. ఆమెకు నా శ్రద్ధాంజలి. ప్రతీ మహిళ ఇలాంటి సంఘటనలు జరిగిన ప్పుడు ఎందుకు ఇలా జరిగిందో తెలుసుకోవాలి. ఎప్పుడైనా వారికి ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైనప్పుడు ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనేది తెలుసు కోవాలి. మీ తోటి స్నేహితులకు కూడా చేయూ తనివ్వాలి .అంతేగాని వారి జీవితాన్ని చేజేతులా అంతం చేసుకోకూడదు. ప్రతీ మహిళ, యువతి ఎటు వంటి విపత్తు వచ్చిన ధైర్యంగా పోరాడి సాధిం చుకోవాలి. ఇటువంటి విషయాలు తల్లిదండ్రులతో పంచుకోవాలి మనోధైర్యం తో ముందడుగు వేయాలి. అంతేకాకుండా సమాజంలో ప్రతి మహిళ, యువతి విద్యావంతురాలవ్వాలి. నేడు చదువుకున్న యువత కూడా సత్వర నిర్ణయాలు తీసుకుంటూ ప్రేమిం చామని, తల్లిదండ్రులు ఒప్పుకోలేదని, ఇతరత్రా చిన్న చిన్న కారణాలతో తొందరపాటుగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా పొరపాటు. బతికి ఏదైనా సాధించాలి. మహిళలు, యువతులు పాశ్చాత్య పోకడలకు పోకుండా ఉంటే కొంతమేరకు హత్యలను అరకట్టవచ్చు. యువతులు సంప్రదాయ దుస్తులు ధరిం చాలి. సమాజంలో స్త్రీల పాత్ర ఎంతో కీలకమైంది. పురు షులతో సమానంగా నేడు మహిళలు విద్య ,ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో 50శాతం రిజర్వేషన్ తో ముందుకు వెళుతున్నారు.' అని అన్నారు.

మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ నేడు ఉన్నత శిఖరాలకు వెళు తున్నారని కేపీహెచ్ బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శైలజ దంపతులు పాల్గొని డివిజన్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఒక అమ్మగా.. ఒక చెల్లిగా ..ఒక భార్యగా మహిళ లేకపోతే వ్యవస్థ శూన్యమన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవిద్దాం అని అన్నారు. అనంతరం 4 వ ఫేస్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొని సాంస్కృతి కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, శేఖర్ రెడ్డి, రామయ్య , మహిళలు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM- V ADDITIONAL METROPOLITAN MAGISTRATE, UPPAL MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR.
O.S.NO. 2037 OF 2022

BETWEEN:
K.MANORAMA And Another ...PLAINTIFFS
AND
THE TAHASILDAR, Uppal and Another ...DEFENDANTS
To,
ALL CONCERNED

NOTICE

Please take notice that the Plaintiffs had filed the above Suit seeking to declare them as Legal Heirs of Late K.Venkatraju. The Hon'ble Court had posted the above Suit on 23.03.2023 to receive the objections from persons opposing.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble I Additional Junior Civil Judge-cum-V Additional Metropolitan Magistrate, Uppal, Medchal-Malkajgiri District At: L.B.Nagar on 23.03.2023 at 10:30 AM either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
SUJITH JAISWAL
ADVOCATE
#G-1, Saraswathi Residency,
3-4-340/1, Barkatpura,
Kachiguda, Hyderabad–500027
E-mail: legal@sujithjaiswal.com
Mobile No: 764-999-9999

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD
O.S No. 1096 OF 2023

1. Bhandari Geeta W/o. Late Bharat Bhushan.aged about 47 years, Occ: Employee
2. Samraat Bhushan S/o. Late Bharat Bhushan aged about 13 years
2. All concerned.
3. Viraat Bhushan S/o. Late Bharat Bhushan,aged about 11 years,
Plaintiffs No.2 and 3 being minors represented by Their mother and natural guardian Bhandari Geeta W/o. Late Bharat Bhushan, All R/o. H.No. 16-10-228/A, F.No. 103, Sri Rama Apartment, MCH Colony, Old Malakpet, Hyderabad - 500036 ....Plaintiffs
And
1. The Tahsildar, Amberpet Mandal, Hyderabad District
2.Allconcerned ...Defendants
To,
All concerned.
Sub: Notice in OS No. 1096 of 2023 on the file of XIX Junior Civil Judge, City Civil Court, at Hyderabad.
Sir,
All concerned person(s) are hereby informed that the Plaintiffs filed the above suit for Declaration to get declared as the legal Heirs of Late Bharat Bhushan s/o Late Raghuveer Singh who died intestate. Take notice that the matter stands posted to 27-03-2023. If anybody has any objections whatsoever shall approach before the Hon'ble court on 27-03-2023 at 10:30AM with the documentary evidence/counter/objections, failing which the matter would be decided according to law setting you exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. MOUNIS ABIDI
Advocates & Associates
236 'A' Class, New Malakpet,
Hyderabad-500024,+91-9985172500

IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO. 2151 OF 2022

BETWEEN:
Telangana State Tourism Development Corporation Ltd. ....PLAINTIFF
AND
M/s.Enterprises., Rep by its Propriter .... DEFENDANT
To,
1.M/s.M S Enterprises, Represented by its Prop.Smt.Gosula Mallika Yadav, W/o.G.Srinivas Yadav, Janapriya Heavens, #101 A, 1st Block, Beside Lalapet Flyover, Hyderabad. ....DEFENDANT

Whereas the above named Plaintiff has filed the above suit on the file of Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of RS. 90,045=00 WITH SUBSEQUENT INTEREST THEREON. You are therefore directed to appear in person or through Advocate on 15.3.2023 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
Srinivas Rao
Advocate,
H.No. 3-4-381,
Basanth Nagar Colony,
Kacheguda, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 5235 OF 2022

BETWEEN
C.Rajiv Kumar and another ......Plaintiffs
AND
All Concerned and others ...Defendants

NOTICE

To
All Concerned.
This is to inform to the general public, that the above named Plaintiffs have filed the suit for declaration to declare the Plaintiffs are the legal heirs of the deceased C.Narender who died on 13-02-2022 succeeding to the estate of the deceased i.e. (i) All that Flat bearing No.101, bearing Separate Municipal No. 2-2-1075/A/101, (vide PTIN No. 1090218776), in First Floor, having plinth area 1458 square feet, including common areas and car parking in stilt, together with an undivided share of land admeasuring 42 square yards equivalent to 35.11 square meters from and out of 660 square yards complex known as "SHUBHODAYA ENCLAVE" constructed on H. No. 2-2-107/A, situated at Golnaka, Bagh Amberpet, Hyderabad and (ii) All that the agriculture land admeasuring Acres 01-05 Guntas in survey No. 42/1, situated at Tatipalle Village, Munipally Mandal, Sanga Reddy District. If anybody having any objection or interest can appear in person or through advocate before the above said court on 04-04-2023 at 10.30 A.M. failing which the matter will be decided in accordance with the law.
Hence, this notice.

// BY ORDER THE COURT//
D. VIAVA KUMAR,
Advocate
Off.: D. No. 3-4-1005/4, Flat No. 40
Sarojini Devi Residency,
Barkatpura, Hyd -27.
Mobile: +91 98489 3360

IN THE COURT OF THE HON'BLE METROPOLITAN SESSIONS JUDGE. NAMPALLY: HYDERABAD.
crl.Rev. Petition No.158 of 2022
IN
STC IN NO. 1415 of 2021

Between:
Kanduru Sangeetha w/o Srinivas Goud, Aged about 45 yrs,occ: Housewife, R/O H.No. 6-11-3106/2/2, Saleem nagar colony near TV Tower, Malakpet,Hyd
Rev.Petitioner/Complainant.
And
N/S Manasa Cargo Movers and another ..Respondents/Accused
TO:
1. M/s Manasa Cargo Movers, P.No. 14-9-1201 and 1202, Jinsi Chowrai, Opp: Laneto Zalak shtriya High School Begum bazar,Nampally.Hyderabad-012.
2.Muralidhar Patel s/o P.Shakar Singh Prop.Manasa Cargo Movers, H.NO.14-9-1201 & 1202 Opp.Lane to Zhalk Shastriya High School, Begum bzr, Nampally, Hyderabad. And also at Muralidhar Patel, Prop. Manasa Cargo Movers, Muttangi Post, Patancheru, Sanga Reddy Dist.Respondents/Accused
Please take notice that the Rev.petitioner/Complainant filed the above crl.Rev. Petition No. 158/2022, wherein the Hon hle Court permitted to serve the notice through Publication. The said Rev.Petition is posted on 16.03.2023 for your appearence at 10.30 a.m. either in person or through your Advocate. If you fail to appear before the said court on the date and time mentioned above, the matter will be heard and decided exparte.

(By order of the court).
M/s Lala Ramu
Advocate,
P.NO.12-5-149/14/6/2,
Viipuri colony, Tarnaka,
Secunderabad-500017- TS
Cell No.9346138138
Counsel for Rev.Petr

IN THE COURT OF THE HON'BLE METROPOLITAN SESSIONS JUDGE. NAMPALLY: HYDERABAD.
crl.Rev. Petition No.157 of 2022
IN
STC IN NO. 1412 of 2021

Between:
Kanduru Sangeetha w/o Srinivas Goud, Aged about 45 yrs,occ: Housewife, R/O H.No. 6-11-3106/2/2, Saleem nagar colony near TV Tower, Malakpet,Hyd
Rev.Petitioner/Complainant.
And
Muralidhar Patel ..Respondents/Accused
TO:
Muralidhar Patel s/o P.Shakar Singh Prop.Manasa Cargo Movers, H.NO.14-9-1201 & 1202 Jansi Chourai,Opp.Lane to Zhalk Shastriya High School, Begum bzr, Nampally, Hyderabad. And also at Muralidhar Patel, Prop. Manasa Cargo Movers, Muttangi Post, Patancheru, Sanga Reddy Dist.
...Respondents/Accused
Please take notice that the Rev.petitioner/Complainant filed the above crl.Rev. Petition No. 157/2022, wherein the Hon hle Court permitted to serve the notice through Publication. The said Rev.Petition is posted on 16.03.2023 for your appearence at 10.30 a.m. either in person or through your Advocate. If you fail to appear before the said court on the date and time mentioned above, the matter will be heard and decided exparte.

(By order of the court).
M/s Lala Ramu
Advocate,
P.NO.12-5-149/14/6/2,
Viipuri colony, Tarnaka,
Secunderabad-500017- TS
Cell No.9346138138
Counsel for Rev.Petr

PUBLIC NOTICE

The general public hereby informed that **GANGABOINA NAGESH YADAV S/o. GANGABOINA SATTAIAH YADAV** aged about 40 years, Occ: Business, Resident of H.No.5-28-217, S B Nagar, Muthya basthi, IDA, jeedimetla, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad, by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned GANGABOINA NAGESH YADAV S/o, GANGABOINA SATTAIAH YADAV. and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY
SCHEDULE-A

All that the Part of House bearing No 5-28-217 (North Side Portion), (PTIN NO.1150303118), admeasuring 76 Sq.Yds, (Out of 152 Sq.Yds), With Plinth area of 1368 Sft of G+1 Floors, of RCC, in Sy No.49/1, (Ward No.5, Block No.28), Situated at Sai Baba Nagar of Gajularamaram Village. Quthbullapur Mandal, Under GHMC Quthbullapur Circle, Medchal-Malkajgiri District, and bounded by:
NORTH : House No 5-28-216.
SOUTH : Part of House No.5-28-217 (South Side Portion).
EAST : House No.5-28-210
WEST : 20 Wide Road.

SCHEDULE-B

All that the Part of House bearing No.5-28-217 (South Side Portion), (PTIN NO.1150303118), admeasuring 76 Sq. Yds, (Out of 152 Sq.Yds). With Plinth area of 1368 Sft of G+1 Floors, of RCC, in Sy.No.49/1, (Ward No.5, Block No.28), Situated at Sai Baba Nagar of Gajularamaram Village. Quthbullapur Mandal, Under GHMC Quthbullapur Circle, Medchal-Malkajgiri District, and bounded by:
NORTH : Part of House No.5-28-217 (North Side Portion),
SOUTH : House No.5-28-218
EAST : House No.5-28-210
WEST : 20' Wide Road.

By
R. VENKATESHWAR RAO
ADVOCATE
#5-3-29, Ramalayam Temple
Kukatpally, Hyderabad-500 072
Call: 8519985749, 9291093566

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT MAHESHWARAM
O.S.NO. 168 OF 2022

Between:
Rathlavath Renuka .....Plaintiff
AND
M/s Sri Swarnamukhi Housing Private Limited, Rep by its Managing Director D. Nageshwar Rao .....Defendant
To
M/s Sri Swarnamukhi Housing Private Limited, Rep by its Managing Director D. Nageshwar Rao s/o Venkateswar Rao, Aged about 62 years, Occ: Business, Having its Office at D.No.8-3-166/1/A, Backside of Honda Showroom, Erragadda, Hyd - 500 018.

NOTICE

That the above named Petitioner/Plaintiff filed the above suit for Specific Performance of Agreement of Sale in respect of Schedule Property against you before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Maheshwaram for your appearance on 16-03-2023. Therefore, you are hereby directed to appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Maheshwaram on 16-03-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

(BY ORDER OF THE COURT)
(L. SRINIVAS)
Advocate
Maheshwaram, Ranga Reddy Dist
Ph.No.9912711501
Counsel for the Plaintiff

రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్‌ను సన్మానించిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్‌గా నియమితులైన తారీక్ అన్సారిని టీఎస్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) బుధవారం కలిసి ప్రత్యేకంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ ప్రశంసించారు. మైనార్టీ వర్గం నుంచి యువ నాయకుని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషనర్‌గా నియమించినందుకు గంగా జమున సాంప్రదాయం కేవలం తెలంగాణలో సాధ్యమని ముజీబ్ గుర్తుచేశారు. మైనార్టీ యువ నాయకుడైన తారీక్ అన్సారి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బి.శంకర్, నాల్గవ తరగతి సహా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ మజీద్, ఇతరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాల్టీ పరిధిలోని 17 వార్డులో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బొమ్మలరామారం ఎంపీడీఓ సరిత ,కౌన్సిలర్ మమతా కృష్ణారెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సబిత ఆంజనేయులు గౌడ్,అన్నమరాజు శ్రీనివాస్, కాలనీ ప్రెసిడెంట్ రఘు ప్రసాద్, నాగరాజు కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళలు పాల్గొన్ని మహిళలను సన్మానించారు.

క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారించవచ్చు



● డాక్టర్ ఎం మాధవి

నవతెలంగాణ-బేగంపేట్

మహిళలకు ప్రమాద కారకాలైన అండాశయ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌లను ముందస్తుగా గుర్తిస్తే వాటికి సరియైన చికిత్స చేయవచ్చు అని డాక్టర్ ఎం మాధవి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని సెంటెన్స్ పాఠశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ హెచ్‌పీవీ వైరస్ వల్ల వస్తుందన్నారు. వాటికి సరియైన వాక్సిన్‌లు ఉన్నాయని చెప్పారు. చిన్న వయసులో జరిగే పెండ్లీలను నివారించాలని.. చిన్న వయసులో లైంగిక సంబంధాలు, బహు లైంగిక సంబంధాలను మానుకోవాలన్నారు. ఎందుకంటే వాటి ద్వారా హెచ్‌పీవీ వైరస్ ఇన్ఫెక్షన్ అనేది సంక్రమిస్తుందని తెలిపారు. 12 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మహిళలకు ఈ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనితో సాధారణ జీవితాన్ని గడపవచ్చు అని తెలిపారు. తెల్ల బట్ట, రుతు క్రమం సరిగా లేకపోతే కూడా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. అండాశయ క్యాన్సర్ సాధారణంగా వచ్చేదైతే, గర్భాశయ క్యాన్సర్ అతి సాధారణంగా వచ్చేదన్నారు. ఇది ఈస్ట్రోజన్ హార్మోన్ స్థాయి ఎక్కువ అవడం వల్ల, బీఎంఐ అధికంగా ఉన్న వారికి ఎక్కువగా వస్తుందని చెప్పారు. దీనికోసం మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం, కనీసం ఇరవై నిమిషాల నుండి 45 నిమిషాల వరకు శారీరక వ్యాయామం తప్పని సరిగా చేయాలని సూచించారు. 35 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు ఉండే మహిళలకు పోస్ట్ మెనోపాజ్ దశలో రుతుక్రమం సరిగా లేకపోయినా, అధిక రక్తస్రవం, తెల్ల బట్ట, సంభోగం తరవాత రక్తస్రావం జరిగినా వెంటనే గైనకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ ఉన్నపుడు సొంతంగా పరీక్షించుకోవచ్చు అన్నారు. ఇలా నెలకు ఒకటి, రెండు సార్లు పరీక్షించుకుంటే ముందుగా గుర్తిస్తే వ్యాధిని నివారించ వచ్చు అన్నారు.



మల్కాజిగిరి కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూ ఢిల్లీ, మరియు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ ఆదేశాల మేరకు 04-03-2023 నుండి 11-03-2023 వరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బుధవారం మహిళా దినోత్సవాన్ని మల్కాజిగిరి కోర్ట్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మెన్ బి.సురేష్ , ఒకటో అదనపు జిల్లా జడ్జి శ్రీ రఘునాథ్ రెడ్డి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శంకర్ శ్రీదేవి, ఇతర న్యాయ మూర్తులు పి.శ్రీదేవి, జె.విక్రమ్, వి. అరుణ్ తేజ్, దిలీప్ కుమార్ నాయక్, మల్కాజిగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళలకు స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ-కాప్రా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో సభ బుధవారం నిర్వహించారు. ఈ సభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఆఫీసులో నిరంతరం శ్రమించే శ్రామిక మహిళలు శోభ , గౌస్య , అంజలి శ్రామిక వర్గానికి ఎనలేని సేవలు చేస్తున్నారని.. వారి సేవలకు గుర్తింపుగా మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఆత్మీయంగా గౌరవించారు. ముందుగా శోభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ చేనేత వస్త్రం అందించారు. గౌస్యకు ఆఫీసు ఇన్‌చార్జి శ్రీనివాస్ రావు చేనేత వస్త్రం అందించారు. అంజలికి కాప్రా ప్రజా తంత్ర ఉద్యమ నాయకులు వెంకట్ చేనేత వస్త్రం అందించి గౌరవించారు.

ముందుగా ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై అనేక పోరాటాల ఫలితం శ్రామిక మహిళా దినోత్సవం అని అన్నారు. ప్రపంచంలో మహి ళలు అనేక వివక్షలకు గురై అణగారిన ప్రజలలో సైతం అణగతొక్కబడిన వారిగా ఉన్నారని చెప్పారు. దానికి వ్యతిరేకంగా అనేక పోరాటాల ఫలితంగా కొంతమేరకు ముందుకు వచ్చిన మతవాదులు మూఢనమ్మకాలతో తొక్కి పెడుతున్నారని అన్నారు. ఓటు హక్కు సైతం నిరాకరిం చిన తరుణంలో పోరాడి దానిని సాధించుకున్నారని చెప్పారు. మహిళలు అన్ని రంగాలలో తమ ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతున్న తరుణంలో నేటి పాలకులు మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి తిరిగి వంట ఇంటికి కుందేలుగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజాతంత్ర వాదులందరి పైన ఉందని అన్నారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రామిక మహిళల తో పాటు, సాధారణ మహిళలు సైతం జాతి ఉత్పత్తులలో గణనీయమైన పాత్ర ఉందన్నారు. నేడు భారతదేశ ప్రతిష్టను పెంపొందించే వారిలో మహిళలు అత్యధికలు ఉన్నారని వారి కృషి ఎంతో అభినం దనీయమన్నారు. ఆఫీస్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రావు మాట్లా డుతూ ముఖ్యంగా మేడ్చల్ జిల్లా పరిధిలో ప్రజాతంత్ర ఉద్యమం బలంగా ఎదగటానికి వారి ఉద్యమ అవసరా లను నిరంతరం పర్యవేక్షణకు శోభ కృషి ఎంతో అభినం దనీయమన్నారు. గౌస్య ప్రజాతంత్ర ఉద్యమంలో ముందుకు వచ్చి అధికారుల సైతం నిలదీసే తత్వం కలిగి ఉండి, పోరాట స్ఫూర్తితో పూర్తి కాలం ఉద్యమానికి అంకితమైన వ్యక్తి అని అన్నారు అంజలి ఆఫీసు నిర్వహణలో భాగస్వామ్యమై అంకితభావంతో పనిచేస్తు న్నారని అభినందించారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, అంతర్జాతీయంగా సోషలిస్టు ప్రపంచం దాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రపంచానికి వేగుచుక్కగా మార్చిందని చెప్పారు. అనంతరం మహిళ నాయకురాలు శోభ మాట్లాడుతూ ప్రజాతంత్ర ఉద్యమంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉద్యమ స్ఫూర్తితో కొనసాగిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా గౌరవించినందుకు ధన్యవా దాలు తెలియజేశారు. గౌసియా మాట్లాడుతూ పోరాట క్రమంలో ముందుకు నడిచినప్పుడు ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు వెన్ను తట్టి నడిపించారని, తాను అదే వరవ డితో ఇప్పటివరకు పని చేస్తున్నానని, భవిష్యత్తులో మరింత పట్టుదలతో పని చేస్తానని చెప్పారు. అంజలి మాట్లాడుతూ ఆత్మీయంగా మమ్ములను గౌరవించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందు ముందు ఇంకా పట్టుదలగా పనిచేయగలనని చెప్పారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు జి శివరామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది. సభలో రుక్కయ్య , సమ్మయ్య , శ్రీనివాసులు, ఉన్నికిష్టన్, శ్రీనివాస్, రాజమల్లు , సంతోష్, బసవ పున్నయ్య, హెచ్ వి స్వామి, వెంకట్ నర్సయ్య ప్రభాకర్, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల పురుషుల మైండ్ సెట్ మారాలి

● మల్కాజిగిరి ప్రభుత్వాస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సారా సీమెన్



మహిళల పట్ల పురుషుల మైండ్ సెట్ మారాలని మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సారా సీమెన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ : నేటి సమాజంలో మహిళల స్థితి గతులు ఎలా ఉన్నాయి ?

సారా సీమెన్: నేటి సమాజంలో మహిళల స్థితి గతులు దారుణంగా ఉన్నాయి. నవజాత శిశువు నుంచి 80 ఏండ్ల వృద్ధులు అయిన మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుం డడం దురదృష్టకరం. నూటికి 80 శాతం సంఘ టనలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు, నిరక్షరాస్యులైన వారు, దినసరి కూలీలు, అడ్డా కూలీలు ఈ దారుణాలకు గురవుతున్నారు.వీరిలో సామాజిక చైతన్యం కలిగించాలి, చట్టాలు, మహిళల హక్కుల ప్రాధాన్యతపై అవేర్‌నెస్ కలిగించాలి. అందుకు మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

నవతెలంగాణ :మహిళలకు మీరిచ్చే సందేశం ..?

సారా సీమెన్: సహజంగా మహిళలు ధైర్యవంతులే. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే నైజం మహిళలకు ఉం టుంది. మొన్న జరిగిన మెడికల్ విద్యార్ధిని ప్రీతి మరణం దురదృష్టకరం. మహిళల పట్ల పురుషుల మైండ్ సెట్ మారాలి. మహిళలను తమ కుటుంబ సభ్యులుగా గౌరవించే పద్ధతి రావాలి. మహిళలు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు వెతుక్కోవాలి. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు..

(నవతెలంగాణ-మల్కాజిగిరి)

వృత్తిలో సవాళ్లను ఎదుర్కోవాలి

● మన స్నేహం ఫౌండర్ కావేరి



నవతెలంగాణ-జవహర్ నగర్

మహిళలు తమ వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొంటూ ధైర్యంగా ముందుకు సాగాలని మన స్నేహం ఫౌండర్ కావేరి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ప్రత్యేకంగా నవతెలంగాణతో మాట్లాడుతూ.. 'మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుంటూ ప్రజలకు సేవ చేసే గుణం పెంచుకోవాలి. మహిళలకు విధి నిర్వహణలో ఒడిదుడుకులు వస్తుం టాయి. అలాంటి సమయంలో మానసికంగా కృంగిపోకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. ప్రతీ మహిళ ఈ పనులను చేయగలమా అన్న ఆలోచన తొలగించాలి' అని అన్నారు.

కాటేపల్లి జనార్దన్ రెడ్డికి బీటీఏ మద్దతు

నవతెలంగాణ- సిటీబ్యూరో

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కాటేపల్లి జనార్దన్ రెడ్డికి బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కాటేపల్లి గెలుపు కోసం బహుజన టీచర్ అసోసియేషన్ కృషి చేస్తుందని, విద్య శాఖలో వారు చేసినటువంటి పనులే వారిని ముందుకు నడిపిస్తాయని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్ప దర్శి చైతన్య , ప్రధానకార్యదర్శి మార్వాడి గంగరాజు తెలిపారు. ఆయన సేవలు ఇంకా ఉపాధ్యాయులకు ఎంతైనా అవసరం ఉందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకునేటువంటి వ్యక్తి కావున మళ్లీ శాసనమండలిలో ఉండాలని అప్పుడు మాత్రమే ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు. అందుకే తాము బహుజన టీచర్స్ అసోసియేషన్ తరపున సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని వారు తెలిపారు.

చట్టాలను కఠినతరం చేసి తీర్పులు వేగంగా అమలు చేయాలి

● హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె. అనురాధరెడ్డి



మహిళపై జరుగుతున్న లైంగిక దాడులపై చర్యలు తీసుకునేందుకు చట్టాలను కఠినతరం చెయ్యాలని, శిక్షలు, తీర్పులు వేగంగా అమలు చెయ్యాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు, శక్తి మహిళా మండలి అధ్యక్షు రాలు కె. అనురాధరెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు

నవతెలంగాణ : సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలపై మీ కామెంట్స్ ...?

అనురాధరెడ్డి : సమాజంలో మహిళపై జరుగుతున్న లైంగిక దాడులు దారుణమైన అంశాలు. వీటిపై చర్యలు తీసుకునేందుకు చట్టాలను కఠినతరం చెయ్యాలి, శిక్షలు, తీర్పులు వేగంగా అమలు చెయ్యాలి. అంతకు ముందు మహిళల పట్ల పురుషుల మైండ్ సెట్ మారాలి. వారి ఆలోచన విధానం మారాలి. అందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, యూత్ క్లబ్‌లు సహకరించి ముందుకు రావాలి. మొన్న జరిగిన మెడికల్ విద్యార్థిని మరణం తీవ్రంగా కలిచి వేసింది. మహిళలు సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రయత్నించాలి కాని ఆత్మహత్యలకు పూనుకోకూడదు. ధైర్యంగా ఎదుర్కోవాలి.

శక్తి మహిళా మండలిలో 100 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా దినసరి కూలీలు, ఇండ్లల్లో పనిచేసే వారు. వీరికి ఏదైనా కుటీర పరిశ్రమ ద్వారా ఆర్థిక స్వాలంభన అందించేదుకు కృషి చేస్తున్నారు. అందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుతున్నారు.

(నవతెలంగాణ-మల్కాజిగిరి)



మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● అల్వాల్ సర్కిల్ డీసీ నాగమణి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అల్వాల్ సర్కిల్ డిసి నాగమణి అన్నారు. బుధవారం అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో డిసి నాగమణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు, తోటి సహచరులను ఘనంగా సన్మానించి ఉమెన్స్ డే భాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... స్త్రీలేనిదే ప్రపంచం లేదని, స్త్రీ శక్తి అనిర్వచనీయమన్నారు. ప్రతి ఒక్కరి విజయాల వెనుక స్త్రీ పాత్ర అపూర్వమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి హేమలత, ఏసిపి విజయశ్రీ, మంజుల, నందిని, మున్సిపల్ సిబ్బంది, పలువురు మహిళలు పాల్గొన్నారు

మహిళల సంక్షేమం సాధికారత.. ప్రభుత్వ ధ్యేయం

● మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

మహిళల సంక్షేమం సాధికారత ప్రభుత్వ ధ్యేయం అని, మహిళల స్ఫూర్తి దేశానికి కీర్తి తెచ్చిపెడుతుందని, ప్రతీ రంగంలోనూ పురుషులకు ధీటుగా మహిళా లోకం పోటిపడుతూ అటు రాజకీయ, ఇటు పరిపాలనా రంగాల్లో తామంటూ ముందుకు సాగుతున్నారని మేయర్ మేకల కావ్య అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ మహిళ లకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసి ఎన్నో అవకాశాలు కల్పించిందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్లు మెట్టు ఆశాకుమారి, బింగి లావణ్య, గుండ్రాతి లక్ష్మి కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, మహిళ నాయకురాలు మంజుల, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక మహిళా జైలులో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాదు చంచలగూడ ప్రత్యేక మహిళా జైలులో జైళ్ల శాఖ, హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిటీ సివిల్ కోర్టు సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జైళ్ళ శాఖ డి.ఐ.జి మురళి బాబు అధ్యక్షత వహించగా హైదరాబాద్ సిటీ స్మాల్ కాజ్ కోర్ట్ చీఫ్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జ్ నిర్మల గీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మల గీతాంబ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. కొందరు మహిళలు తెలుసో తెలియకో చేసిన తప్పుల వల్ల శిక్ష అనుభవిస్తున్నప్పటికీ శిక్ష అనంతరం సక్రమ మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళ ఖైదీలకు చట్టపరంగా ఉన్న హక్కులను వివరించారు .కార్యక్రమంలో మరొక అతిథి సీనియర్ సివిల్ జడ్జి సిటీ సివిల్ కోర్ట్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే మురళీమోహన్ మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళలకు ఉచిత న్యాయం అందుతుందని వివరించారు. మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు ఉన్నాయని స్వీయ క్రమశిక్షణతో మహిళల పట్ల గౌరవభావంతో మహిళలపై అకృత్యాలకు సమాజం దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

జైళ్ళ శాఖ డిఐజి శ్రీ మురళి బాబు మాట్లాడుతూ మహిళా ఖైదీల సంక్షేమం కోసం వారి పిల్లల సంక్షేమం కోసం జైళ్ల శాఖ, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తో చర్యలు చేపడుతుందని వివరించారు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్స్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా ఎదగాలని అన్నారు. మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీనియర్స్ విజయ్ రాధికా జైస్వాల్ మాట్లాడుతూ మహిళా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని వివరించారు. ఎం. ఎన్. జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత మాట్లాడుతూ మహిళలు ఉన్నత విద్యావంతులై ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. మహిళా ఖైదీలకు తమ ఆస్పత్రి తరపున ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని అన్ని రకాల వైద్య సేవలకు తాము సిద్ధమని వివరించారు. షీ టీమ్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ అందుబాటులో ఉంటుందని వివరించారు. చంచలగూడ సెంట్రల్ ప్రిజన్ సూపరింటెంట్ శ్రీ శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని ఆచార వ్యవహారాలు సాంప్రదాయాల పేరుతో మహిళ స్వేచ్ఛను నియంత్రించబడే విషయాల పట్ల సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. మహిళా జైలు సూపరింటెంట్ అమరావతి అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం అమరావతి వందన సమర్పణ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పలు పోటీలలోని విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

గాంధీనగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ కంటోన్మెంట్

బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఏడో వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్ అధ్యక్షతన న్యూ గాంధీనగర్ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలకు క్రీడలు నిర్వహించడమే కాకుండా సీనియర్ మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మానికి బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అజయ్ కుమార్ ముదిరాజ్, శ్రీధరన్, వేణుగోపాల్, జైహింద్ ఈసీ పాల్, యమునా, రీతు, జయశ్రీ, జయ, రేఖ, సిమ్మి ప్రీతి, మీనాక్షి, మేరీ, తరుణ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్‌లో పతకం సాధించిన డీసీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
చండీగఢ్‌లో జరిగిన 15వ ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్‌లో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొని 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించిన డీసీపీ (రోడ్ సేఫ్టీ) బాలను రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో సీపీ మాట్లాడారు. భవిష్యతులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అందుకు కావలసిన సహకారం కమిషనరేట్ తరపున ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. పతకం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని డీసీపీ బాల తెలిపారు.

కమలా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-హయత్‌నగర్
ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సతీమణి దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నియోజకవర్గ స్థాయి మహిళలతో నిర్వహించారు. మొత్తం 11 డివిజన్ పరిధిలో ఉన్న బీఆర్ఎస్ మహిళా అధ్యక్షులతో భారీ ఎత్తున సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీ నగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి

- మహిళా సాధికారతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పథకాలు
- విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు



నవతెలంగాణ - మీర్‌పేట్
మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో మహిళల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం వివరించారు. మహిళ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.750 కోట్లకు పైగా వడ్డీలేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది. అభయహస్తం పథకం కింద రూ. 546 కోట్ల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి మహిళా వికాసం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నటువంటి మహిళాకార్పొరేటర్లని, కోఆప్షన్ సభ్యురాలు, మహిళా పోలీసులు, వైద్య శాఖలో పనిచేస్తున్నటువంటి మహిళా సోదరీమణులు, మహిళా సంఘాల మహిళలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఎంపి సంతోష్‌కుమార్ ఛాలెంజ్‌ని స్వీకరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి చందన చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మారెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు భారీగా హాజరైన మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

మతసామరస్యం కాపాడడానికి ఎల్లవేళలా కృషి

- వదంతులు నమ్మొద్దు
- రాచకొండ సీపీ డీ.ఎస్. చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతసామరస్యం కాపాడేందుకు పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ముస్లింలు జరుపుకొనే 'షబ్ ఏ బరాత్' పర్వదినం సందర్భంగా సీపీ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎల్బీనగర్, సరూర్‌నగర్, రామాంతపూర్, నాచారం, మౌలాలి, పహాడీషరీఫ్ వంటి ప్రాంతాలకు వెళ్లిన సీపీ భద్రతా ఏర్పాట్లపై స్వయంగా ఆరా తీశారు. మసీదుల ప్రాంగణాల్లో అర్ధరాత్రి వరకు జాయింట్ సీపీ వి.సత్యనారాయణతో కలిసి పర్యవేక్షించారు. మంగళవారం రాత్రి సమయంలో ఆయా ప్రాంతాల్లో విధుల్లో ఉన్న పోలీసుల నుంచి శాంతిభద్రతల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు, సలహాలను అందించారు. రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ముస్లింలు సంతోషంగా, ప్రశాంతంగా ప్రార్థనలు జరుపుకోవడానికి పోలీసులు అవసరమైన తోడ్పాటు, సహకారం ఎప్పటికీ అందిస్తారని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ జానకి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డిలతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు

టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం



నవతెలంగాణ-బోడుప్పల్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందుల పాలు చెయ్యవద్దని టీజేఎస్ అధ్యక్షుడు ఆచార్య కొదండరాం అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా వక్ఫ్ బోర్డు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వక్ఫ్ బోర్డు బాధితుల పోరాట జేఏసీ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షకు మద్దతు తెలిపిన కోదండరాం మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల క్రితం లే అవుట్లు చేసి ఇంటి అనుమతులు పొంది, బ్యాంకు లోన్లు తీసుకుని ప్రతి ఏటా పన్నులు కడుతున్న భూములను వక్ఫ్ బోర్డు భూములంటూ నిషేధిత జాబితాలో పొందుపరచడం ప్రజలను ఇబ్బందులకు గురిచెయ్యడమేనని అన్నారు. కేసీఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చెయ్యాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని నిర్వహించి సర్కారు మెడలు వంచి నిషేధిత జాబితా నుండి ఈ భూములు కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పోగుల నరసింహ రెడ్డి, కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్‌రెడ్డి, కాలనీల మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ కొల సత్యనారాయణ



నవతెలంగాణ-వనస్థలిపురం
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ కొల సత్యనారాయణ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్స్‌తో కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కరించి, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికంగా నిలదొక్కుకుని తమ కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డిటెక్టివ్ సీఐ వెంకటయ్య, ఎస్సైలు స్వామి, వెంకటేశ్వర్లు, జగన్, రవి, మాధవరెడ్డి, పరమేష్, ఎస్‌బి శంకర్, హెడ్ కానిస్టేబుల్ నందీశ్వర్, కానిస్టేబుల్ కృష్ణ, మహిళా కానిస్టేబుల్స్ మేరీ కుమారి, అమృత, భాగ్యశ్రీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలి

సీఎఫ్ఓ కవిత కరుణాకర్



నవతెలంగాణ-ఉప్పల్
మహిళలు ఏ రంగంలోనైనా రాణించి తమ ప్రతిభను చాటాలని, ప్రస్తుత సమాజంలో మార్కెట్ రంగంలో రాణించి తన నైపుణ్యాలను వెలికితీసి వ్యాపార రంగంలో దూసుకెళ్లాలని ఐకాన్ ఇన్ఫ్రా సీఎఫ్ఓ సూచించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవతెలంగాణతో మాట్లాడుతూ చిన్నతనం నుండే వ్యాపారరంగంపై పట్టు సాధించి మహిళలకు ఆదర్శంగా నిలిచి, ఒక సంస్థ ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో చిన్నతనం నుండి విద్యారంగంలో రాణించి తమ ప్రతిభను చాటానని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం ఉంటే మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో రియాల్టీ రంగంలో తాను రాణించి ఎందరికో తన అనుభవాలను తెలుపుతూ, వారికి సైతం రియాల్టీ రంగంలో రాణించేలా మహిళలకు ప్రోత్సహిస్తున్నానని ఆమె తెలిపారు.

న్యాచురల్ ఫామింగ్ తమ డ్రీమ్ ప్రాజెక్ట్

నాచురల్ ఫామింగ్ ద్వారా ప్రజలకు పురాతన కాలం నుండి వస్తున్న గానుగ పద్ధతిలో నూనె తయారు చేయడం, ఆవుపాలు అందించి ఆరోగ్యమైన జీవితాన్ని కల్పించాలని తమ ధ్యేయమన్నారు తన సహకారాన్ని ఎవరికైనా అందిస్తానని ఆమె పేర్కొన్నారు.

మహిళలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి



నవతెలంగాణ - సరూర్‌నగర్
మహిళలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఆర్.కె.పురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మహిళదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ హాజరైనారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్, సునీత రెడ్డి, చామల శైలజ, మాధవి, యాదమ్మ, బుజ్జిబాయ్, మున్నేమ, నాయకులు కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, ఎల్లయ్య, దుబ్బాక శేఖర్, వెంకటేష్ గౌడ్, షఫీ, వేణు, జగన్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు లేకుండా సమాజం లేదని అందుకే మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సాహించాలని అన్నారు.

-నవతెలంగాణ,బోడుప్పల్

వడ్డెర వృత్తిదారులపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేశ్



నవతెలంగాణ-తుర్కయంజాల్
వడ్డెర వృత్తిదారులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడలో 774 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో గల నాలుగు ఎకరాల 21 గుంట భూమిలో వడ్డెర వృత్తి చేసుకుంటున్న భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో పోలీస్ పటేల్ దగ్గర నుండి తీసుకుని వడ్డెర హరిమాల సొసైటీకి రిజిస్ట్రేషన్ నెంబర్ టీబీ 366/88 ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. గత 50 సంవత్సరాల నుండి ఈ భూమిలో వడ్డెర వృత్తిని చేసుకుంటూ సుమారు 25 కుటుంబాలు ఈ కార్వీలపై పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, కొంతమంది పెత్తందారులు ఈ భూమిపై కన్ను వేసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు చొరవతీసుకొని ఈ భూమిని సమగ్రంగా సర్వే చేసి చుట్టూ హద్దురాళ్ల నాటి, వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వడ్డెర వృత్తిదారులకు రక్షణ కల్పించాలని కోరారు. కుర్మ సంఘం నాయకులు, కుర్మ యువకులు దౌర్జన్యంగా భౌతిక దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వడ్డెర వృత్తిదారులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు పల్లపు శివకుమార్, పల్లపు ఆంజనేయులు, పల్లపు రంగయ్య, పల్లపు యాదయ్య, బాల్‌రాజ్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా ఎదగాలి



డాక్టర్ డి.శిరీష, ఎంఎస్. ఓబీజే

నవతెలంగాణ-వనస్థలిపురం
మహిళలు ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, తద్వారా కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని జీవన సాయి మల్టీస్పెషాల్టి ఆసుపత్రి ఎంఎస్. ఓబీజే డి.శిరీష అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నవతెలంగాణ ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదివి గత 13 సంవత్సరాలుగా వనస్థలిపురంలోని మహిళలకు వైద్య సేవలు అందిస్తూ మరింత మెరుగైన వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో జీవన సాయి ఆసుపత్రిని మల్టీస్పెషాల్టి హాస్పిటల్‌గా ఏర్పాటుచేసి ఆధునికరణమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వనస్థలిపురం వాసులతోపాటు నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వైద్య సేవలు పొందడానికి తమ వద్దకు మహిళలు అధికంగా వస్తారని అన్నారు. పీజీ చదువుతున్న సమయంలోనే 2007లో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రామదాసుతో వివాహం అయిందని, తనకు బాబు, పాప ఉన్నారన్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ చదివి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతోనే ముందుకు సాగాను అన్నారు. తన ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలకు తావు ఇవ్వకుండా నార్మల్ డెలివరీకే ప్రాముఖ్యత ఇస్తున్నట్లు డాక్టర్ శిరీష తెలిపారు. తన వద్దకు వస్తున్న మహిళ రోగులకు తన వంతు సహాయ సహకారాలు అందించడంలో హామీ ఇచ్చారు.

అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలి

శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-వనస్థలిపురం
మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగి, ఆర్థికంగా సామాజికంగా నిలదొక్కుకుని తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్లాలని వనస్థలిపురం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ బి.రాజ్యలక్ష్మి సూచించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని నవతెలంగాణ ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ ఎంఏ, ఎంబీఏ, ఎంఎస్‌సి, డిగ్రీ డిప్లమాలతోపాటు ఎన్.సి.సి, రైఫిల్ షూటర్‌లో కూడా నేర్పరితనాన్ని సాధించాను అన్నారు. తాను నిర్వహిస్తున్న పాఠశాలలో 70 మంది మహిళా ఉపాధ్యాయులు విధులకు హాజరై విద్యార్థులకు బోధనలో నిమగ్నమై ఉంటారన్నారు. ఇప్పుడు ఉన్న రోజుల్లో మహిళలు ఎవరిపై ఆధారపడకుండా తన కష్టంపై ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. తన భర్త డి.రితీష్ కుమార్ లహరి ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహిస్తున్నారని, తనకు ఇద్దరు కుమారులని ఆమె తెలిపారు. చదువుపై మక్కువతో ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారని, తన వంతు సేవా సహకారాలు తమ పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్నానని తెలిపారు. చదువుతోనే అభివృద్ధి, చదువుతోనే ఆర్థికంగా నిలదొక్కుకోగలమని విద్యార్థులకు తెలియజేస్తూ విద్యాబోధన చేస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లలకు కేటాయించి సమాజంలో జరుగుతున్న పరిణామాలను వరకు విపులంగా వివరించాలన్నారు. సమాజంపై అవగాహన ఉన్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాడని ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-హయత్‌నగర్
దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం హయత్ నగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎర్ర రవీందర్, పారంద స్వామిలు మాట్లాడుతూ కోడి కూతకు ముందే లేచి గ్రామాలలో ఉన్న చెత్తాచెదారంతో పాటు రోడ్లను గ్రామాల్లో ఉన్న ఉన్నటువంటి చెడును ముట్ట రానటువంటి వాటిని కూడా ముట్టుకొని తొలగించి గ్రామాలను అద్దంలాగా తయారు చేస్తారు పరిశుధ్య కార్మికులు, ఇప్పటికీ కూడా వాళ్ల శ్రమను గుర్తించకపోవడం చాలా బాధాకరం అన్నారు. సావిత్రిబాయి పూలే అన్నట్టు స్త్రీ వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండాలని సావిత్రిబాయి పూలే ఆలోచన ఆశ ఆశయం, వారి కలలను నిజం చేస్తూ పారిశుధ్య పని మొదలుకొని అన్ని రంగాలలో స్త్రీలు ముందుడం చాలా సంతోషకరం. ఇప్పటికైనా ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి వారికి కావలసిన సబ్బులు, బూట్లు, బ్లౌజులు, నూనె డబ్బాలను వెంటనే అందించి ఆదుకోగలరని ప్రభుత్వాన్ని కోరారు. వీళ్ళ శ్రమను గుర్తించి ప్రభుత్వం ఒక జీవిత బీమా అంటే 25లక్షల బీమాను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య కార్మికురాలు యాదమ్మ కృష్ణమ్మ, భాగ్యలక్ష్మి, స్వప్న, పావని, శ్రావణి, వీరితో పాటు బీసీ సంఘం నాయకులు సుక్క బాబయాదవ్, ఎర్ర గిరిబాబు, ఆదాం పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ట్రాఫిక్ పోలీసుల వేధింపులే కారణమంటూ సూసైడ్ నోట్

నవతెలంగాణ-సంతోష్‌నగర్
ట్రాఫిక్ పోలీసులు 'చలాన్ల' వేధింపులు ఒక హమాలీ ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కూలిపని చేసుకునే తాను చలాన్లు కట్టలేనని చెప్పినా ట్రాఫిక్ ఎస్ఐ కనికరించలేదని సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు తన బాధను వ్యక్తం చేస్తూ మృతుడు సూసైడ్ నోట్ రాశాడు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా దేవరకొండ మండలం నేరడిగొమ్ము గ్రామానికి చెందిన ఎ.ఎల్లయ్య (45) నగరానికి వలస వచ్చి ఐఎస్‌సదన్ డివిజన్ చింతలబస్తీలో నివసిస్తున్నాడు. అతని భార్య సైదాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో స్వీపరుగా పనిచేస్తుంది. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. హమాలీ పనిచేసే ఎల్లయ్య ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆదివారం రాత్రి భారత్ గార్డెన్ వద్ద విధులు నిర్వహిస్తున్న మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని తనిఖీ చేసి మూడు పెండింగ్ చలాన్లు ఉన్నాయని వాహనాన్ని సీజ్ చేశారు. అతను వాహనాన్ని విడిచిపెట్టాలని ఎన్నిసార్లు బ్రతిమాలినా, చలాన్‌లు చెల్లించాలని పోలీసులు తెలిపారు. చలాన్‌లు కట్టడానికి డబ్బులు లేకపోవడంతో మనస్థాపం చెందిన ఎల్లయ్య సోమవారం రాత్రి ఇంట్లో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సైదాబాద్ పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే మృతుడు రాసిన సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అందులో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు తెలుపుతూ తన బాధ వ్యక్తం చేశాడు. మీర్‌చౌక్ పోలీసులు రూ.10వేలు చలాన్లు ఉన్నాయి, కడితేనే నా బండి ఇస్తామంటున్నారు. కూలిపని చేసుకునే వాడినని బతిమాలినా వారు ఒప్పుకోవడం లేదు.' అని ఎల్లయ్య సూసైడ్ నోట్లో ఆవేదన వ్యక్తం చేశాడు. ట్రాఫిక్ పోలీసుల 'చలాన్' వేధింపులు తట్టుకోలేక వేధింపుల వల్లే చనిపోతున్నానని ఎల్లయ్య రాసిన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. కాగా సైదాబాద్ పోలీసులు ఆత్మహత్య కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నింటా తానై ...నేటి మహిళ

కాలనీల పేర్లు కూడా మహిళలవే

ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్ని పదవుల్లో మహిళలే

నవతెలంగాణ-వనస్థలిపురం
వనస్థలిపురంలోని కమలానగర్, భూలక్ష్మీనగర్, సుభద్రనగర్, శారదానగర్, శాంతినగర్, చుట్టుపక్కల గల కాలనీల పేర్లు కూడ మహిళల పేర్లని సూచిస్తున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం లేక హయత్‌నగర్ డివిజన్లో గల ముఖ్య ప్రభుత్వ శాఖలను కూడ మహిళలే నిర్వహించడం ఈ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ప్రతిబింబింపచేస్తున్నాయి. జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, హయత్ నగర్ ఎమ్మార్వో, ఏఈ విద్యుత్, జీహెచ్ఎంసీ, ఏఈ విద్యుత్ శాంతినగర్, ఏఈ వాటర్ బోర్డు, ప్రభుత్వ పాఠశాల వనస్థలిపురం. ఇక నిత్యం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించే మహిళలు చెప్పనవసరం లేదు. ఇది చాలదా మనం మహిళల పట్ల చూపిన ప్రాధాన్యత అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో. తల్లిగా పాలిచ్చి పెంచినా, పంచినా భార్యగా భారమంత భరించినా, సోదరిగా అన్నదమ్ములను ఆదరించినా కార్యాలయాలలో సన్నిహితులకు సహకారం అందించినా, కూలిపనులలో కష్టపడి శ్రమించినా, ఆకాశ కన్యగా లోహ విహంగంలో సేవలు చేసినా, అంతరిక్షంలో చందమామను చేరినా, చలన చిత్రాలలో తారలుగా తళుకులీనే స్థాయిలో నటించినా, అంతర్జాలంలోనూ, అణు పరిశోధన కేంద్రంలోనూ వైద్య, విద్య రంగాల్లో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి చెందినా, చట్ట సభలలో వేదికలెక్కి చర్చలు చేసినా, న్యాయస్థానాలలో నిలబడి వాదనలు చేసినా, కోఎడ్యుకేషన్ విద్యా సంస్థలలో చదివినా, ఇంకా ఈ సమాజంలో ఎక్కడో ఒకచోట మాత్రం లోపం వుందని పిస్తోంది. అదేమిటో కనిపెట్టాలి అరాచకాలను అరికడితేనే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం అవుతుంది. అతివ లేనిదే అవని లేదు. అమ్మ లేనిదే జన్మే లేదు. క్షమకు నిదర్శనం క్షితి అయితే ఓర్పుకు నిదర్శనం తల్లి మాత్రమే మహిళలను గౌరవించాలి అనేది ఒక సంస్కారం. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమాజంలో మహిళలపై లింగ వివక్షత తొలగించేదిగా వుండాలని పురుషులతో అన్ని రంగాలలో సమానంగా విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వుండాలనేదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష.



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ-హైదరాబాద్

అగ్రకుల అహంకార మదంతో తెలంగాణ ఉద్యమకారుడు డా.చెరుకు సుధాకర్ గౌడ్ ను చంపుతామని బెదిరించడాన్ని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్ కుమార్ అన్నారు. చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతగల రాజ్యాంగ పదవిలో ఉండి డైరెక్ట్‌గా ఆ కుటుంబానికి ఫోన్ చేసి చెప్పడం, ఆ ఫోన్ కాల్ రికార్డ్ సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో దాన్ని కప్పిపుచ్చుకోవడానికి భావోద్వేగంతో మాట్లాడిన అని ఒప్పుకోవడం అంటే తన ఉద్దేశ్యం స్పష్టంగా తెలుస్తుందన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో బడుగు బలహీన వర్గాలను రాజకీయాల్లో, ప్రధానపార్టీ నేతలుగా ఉండకుండా అడ్డుపడుతూ తమ ఆధిపత్యం కోసం ఈ లాంటి బెదిరింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారన్నారు. చెరుకు సుధాకర్ గౌడ్‌ను చంపుతానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోవాలని హెచ్చరించారు. అక్రమ కాంట్రాక్టర్లతో రాజకీయాలని భ్రష్టు పట్టించే నీవు నీ కుటుంబం అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తున్న చెరుకు సుధాకర్ గౌడ్‌కు తక్షణమే బేషరత్ గా క్షమాపణ చెప్పి.. ఎంపీ పదవికి నీవు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన మీద కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పార్టీ నుంచి కోమటిరెడ్డిని బహిష్కరించాలనీ, చెరుకు సుధాకర్ గౌడ్ ప్రాణానికి హాని జరుగకుండా పూర్తి బాధ్యత కోమటి రెడ్డి వహించాలన్నారు. సుధాకర్ గౌడ్ కి పూర్తి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డమీది విజయకుమార్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పోతగాని ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు.



గిన్నీస్ అవార్డు గ్రహీత స్వారికకు సన్మానం

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూక్ష్మ కళాకారిణి, గిన్నిస్ అవార్డు గ్రహీత, జాతీయ అవార్డ్ గ్రహీత రామగిరి స్వారికను హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఎస్.శైలజ క్రాంతికుమార్ ఛత్రినాక మిత్ర యువజన సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో శాలువా కప్పి మెమెంటో అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ చిన్న వయసులో తన ప్రతిభ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడెమీ వారి నుండి జాతీయ అవార్డ్ పొందిన అర్.స్వారిక మహిళలలకు ముఖ్యంగా యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిదులు ఎస్.పి.క్రాంతి కుమార్, బి.వెంకటేష్, బి.జయలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోడీ అవలంబిస్తున్న విదేశీ విధానం వల్ల దేశానికి తీవ్ర విగాథం

నవతెలంగాణ-హైదరాబాద్



మోడీ అవలంబిస్తున్నవిదేశీ విధానాల వల్ల మన దేశానికి తీవ్ర విఘాతం కలుగుతుందని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఏఐపీఎస్ఓ జాతీయ అధ్యక్షులు డాక్టర్ డి.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏఐపీఎస్ఓ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ యూఎస్ఏలతో మిత్రుత్వం పెరగడం వల్ల పొరుగున ఉన్న దేశాలైన పాకిస్తాన్, శ్రీలంక, భూటాన్, బర్మా నేపాల్ దితర దేశాలతో శత్రుత్వం పెరుగుతుందన్నారు.పాస్తీనా కు స్వతంత్ర దేశం ఇవ్వాలనీ, 1948లో యుఎన్ఓ తీర్మానించినప్పటికీ దాన్ని కానీవ్వకుండా యూఎస్ఏ అడ్డుపడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక ఇజ్రాయిల్ దేశంతో దోస్తీ పెరగడంతో పాలస్తీనపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఉక్రెయిన్ రష్యాల మధ్య కాదనీ, అది నాటో కూటమి మధ్య జరుగుతున్న యుద్ధమనిని అభివర్ణించారు. దేశాల మధ్య యుద్ధాలు జరగకుండా ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి తమ వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మతసామరస్యం నెలకొల్పడానికి పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత తదితర అంశాలను సాధించడానికి తమ సంస్థ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఏఐపిఎస్ఓ జాతీయ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోజాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ తిప్పర్తి యాదయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఆర్జి వినోద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాచం సత్యనారాయణగుప్త, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు బిజరాములు యాదవ్, అప్సాన్ బేగ్మంగం తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి మహిళా సిబ్బంది, మహిళ ఎస్సైలకు శుభాకాంక్షలు తెలియజేసి విధి నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న వారికి అభినందించారు. **నవతెలంగాణ-బంజారాహిల్స్**



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించడంతోపాటు పలువురికి ప్రత్యేక బహుమతులు అందజేసి మహిళలు సొంత ఉపాధితో అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజ్యాంగ హక్కుల కోసం సంఘటితం కావాలి



నవతెలంగాణ-హైదరాబాద్

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంలో మహిళలంతా సంఘటిత పోరాటాలను నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం సదస్సు నిర్వహించారు. పిఓడబ్ల్యు నగర అధ్యక్షురాలు సరళ అధ్యక్షత వహించగా, సదస్సులో పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త సజయ, సీనియర్ జర్నలిస్టు సూర్యకుమారి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న మనువాదుల పాలనలో ఆర్థిక సంక్షోభం నెలకొనే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం మహిళాభివృద్ధిని దెబ్బతీస్తూ స్త్రీ, పురుషుల మధ్య అసమానత్వాన్ని పెంచిపోషించేలా పాలిస్తున్న పితృస్వామిక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న విజయాలకు సంకేతంగా, భవిష్యత్తు పోరాటాలకు, కర్తవ్యాలకు దీక్షా దినంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు నగర అధ్యక్షురాలు సరళ, ప్రధాన కార్యదర్శి భారతి, జిల్లా నాయకురాలు బండారు విజయ, జయసుధ, సైఫా, రాణి, పద్మ అనిత, ఫాతిమా, వజ్రమణి, పుష్ప, రేణుక, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



చాత్రినాక మిత్ర యువజన సంఘం అధ్వర్యంలో జరిగిన హెూళీ వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్, సంఘం ప్రతినిధులు బి.విఘ్నేశ్వర్, బి.నితిన్ కుమార్, కొటేష్, వెంకటేష్ చారి, రఘు తదితరులు.
నవతెలంగాణ-హైదరాబాద్

గంఘపుత్ర కాలనీలో కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ డివిజన్‌లో గంగపుత్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో మహిళల కోసం కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభమైనది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ జనని ఈ కార్యక్రమంలో పాల్గొని కుట్టు మిషన్లను ఉచితంగా ఈ సెంటర్‌కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే కుట్టు సెంటర్ పేరుతో ఇక్కడి మహిళా సంఘం ద్వారా ప్రారంభమవుతున్న ఈ కుట్టు సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యూనియన్ బ్యాంక్ కూడా మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. డిప్యూటీ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్యాంక్ ఇకముందు కూడా కుట్టు నేర్చుకున్న మహిళలకు లోన్లు ఇచ్చి స్వంత మిషన్లు కొనుక్కొనేందుకు సహకరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రోహిణి. కె.నాగలక్ష్మీ, ఎ.పద్మ, లక్మి, ప్రవళిక, పుష్ప పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డు 2 కె రన్ నిర్వహించారు. ఈ 2 కె రన్‌ను హార్వే నాష్ ఇండియా అనే ఐటీ సర్వీసెస్ కంపెనీ నిర్వహించింది. ఈ 2 కె రన్‌ను హార్వే నాష్ ఇండియా వారు తమ సంస్థ అభివృద్ధితో పాటు ఐటీ ఐటి రంగ పురోగతిలో మహిళా ఉద్యోగులు పోషించిన కీలక పాత్రకు గుర్తింపునివ్వడానికై నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్, హార్వే నాష్ ఇండియా తోపాటు సంస్థకు చెందిన హెచ్ఆర్, అకౌంట్స్, అడ్మిన్ తదితర విభాగాలకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-బంజారాహిల్స్**

నూతన తరగతి గదుల భవన సముదాయానికి శంకుస్థాపన



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈ సి ఈ), విభాగం నూతన తరగతి గదుల భవన సముదాయానికి ఓయూ వీసీ ప్రొ.రవిందర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సీఎండీ ఎన్.శ్రీధర్ బుధవారం శంఖుస్థాపన చేశారు. ఐఐటీ, ఐఎస్బీ తరహాలో అధునాతన తరగతి గదుల నిర్మాణం చేపట్టనున్నట్టు ఎన్.శ్రీధర్ తెలిపారు. తాను చదువుకున్న చోటే కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో భవన నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తరగతి గదులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తరగతి గదుల నిర్మాణానికి అవసరమైతే మరో రూ.కోటి వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చదుకున్న విశ్వవిద్యాలయానికి తిరిగి ఇచ్చే సంస్కృతి ఎంతో మందిని ఉత్తేజపరుస్తుందని ఓయూ వీసీ ప్రొ.రవిందర్ యాదవ్ అన్నారు. నూతన తరగతి గదుల భవన సముదాయం రోల్ మోడల్‌గా ఉంటుందనీ, 2024 విద్యాసంవత్సరానికి అందుబాటులో తీసుకొస్తామన్నారు. ఇంజినీరింగ్‌లో మైనింగ్ విభాగాన్ని తిరిగి ప్రారంభించామన్న వీసీ తెలిపారు. ఉస్మానియా పురోభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న అలుమ్నీ అసోసియేషన్ కృషిని అభినందించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న మౌళిక వసతులకు అధునాతన తరగతి గదులు కొత్త రూపు తీసుకొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ హెడ్ ప్రొ.ఎల్.నిర్మలా దేవి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.చంద్రశేఖర్, విభాగం అధ్యాపకులు రాజేందర్ నాయక్, నవీన్ కుమార్, గోపాల్ నాయక్, కిషోర్, డా.ప్యాట్రిక్, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, డీన్లు, ప్రిన్సినాల్స్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాతకు సన్మానం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా ఆస్పత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాతను సన్మానించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ తదితరులు.

జయ చంద్రా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి
- పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును ఆమోదించాలి
- మహిళలోకానికి మేము అండగా ఉంటాం
- దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సురాబాద్ డివిజన్‌లో ఉన్న ఎంఈ రెడ్డి గార్డెన్‌లో జయచంద్రా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మెన్ దేవిరెడ్డి కమలారెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు డాక్టర్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎల్.బి.నగర్ డీసీపి సాయి శ్రీ , పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మజా రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జయశంకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 'కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదని, ప్రతి మగాడి విజయం వెనక స్త్రీ ఉంటుందనేది అక్షర సత్యం అన్నారు. కుటుంబ భారాన్ని మోస్తూ స్వరం త్యాగం చేస్తుంది. అయిన ప్పటికీ స్త్రీలను సమాజంలో మగవారు సమానంగా చూడడం లేదు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా మహిళల పట్ల మగవారి ఆలోచన ధోరణి మాత్రం మారడం లేదని అన్నారు. వీటన్నిటిని తట్టుకొని నేడు ప్రపంచంలో మహిళలు తిరుగులేని శక్తిగా నిలుస్తు న్నారని, ప్రతీ మగాడి విజయ వెనుక మహిళ ఉందని, ఆ విషయాన్ని ప్రపంచం మొత్తం నేడు గుర్తిస్తుందని అన్నారు. ఈ మహిళా దినోత్సవం కోసం, మహిళల హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని, వాటి ఫలితమే మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.ఎస్.సింధు యాదవ్, సుధీర్ రెడ్డి మాతృమూర్తి చంద్రకలమ్మ, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మెన్ ఈశ్వరమ్మ యాదవ్, జాతీయ క్రీడకారిని అఖిల నాయక్, హస్తిన పురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్,డాక్టర్ దివ్య దేవి,బస్ కండక్టర్ వీరమణి, పారిశుధ్య కార్మికు రాలు తిరుపతమ్మ, మాజీ కార్పొరేటర్లు గజ్జల.సుష్మ మదుసుధన్ రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, బిచేనేపల్లి సుభాషిణి, కబడ్డీ క్రీడాకారిణి దేవి,ఎక్సైజ్ కానిస్టేబుల్ స్రవంతి, మాధవి పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, అంజలి, శ్వేతా రెడ్డి,అదిలక్ష్మీ,లత, ప్రమీల, లక్ష్మి ప్రసన్న,మల్లిక, నాగలక్ష్మి, చంపాపేట వర్కింగ్ ప్రెసిడెంట్ అనసూయ, ఉష,ఎల్.లక్ష్మీ, రజిని, సరోజ, రమాదేవి, కవిత, నాగమణి, కృష్ణ కుమారి,సుజాత నాయక్, శ్యామల, సునీత, పద్మావతి, రజిత, నవ్య, కవిత, మంజుల, లక్ష్మీ,రమాదేవి,సుబ్బాయమ్మ, జ్యోతి,శైలజ,సరిత, శ్వేత, అనురాధ, ప్రభావతి, సువర్ణ, బుజ్జి నాయక్,కమల నాయక్, సుజాత నాయక్,నీల నాయక్, పద్మ, కమిలి, కౌసల్య, అశ్విని, శిరీష, లక్ష్మీ, నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు, మాజీ మహిళా అధ్యక్షురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం మన బాధ్యత

డా.పెండెం కృష్ణ కుమార్



నవతెలంగాణ - సరూర్‌నగర్

మహిళా దినోత్సవం సందర్భంగా పలు సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, ప్రముఖ కళాకారులు, సోషల్ వర్కర్ డా.పెండెం కృష్ణ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలను గౌరవించడం మన దేశ సంప్రదాయం అని, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

'మహిళలు సమస్యలు ధైర్యంగా ఎదుర్కొవాలి'



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18వ వార్డ్‌లో కౌన్సిలర్, తెలంగాణ పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలం మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చూపుతున్నారని అన్నారు. మహిళలు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేతరి అనురాధ, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కమ్మగూడ మాజీ వార్డ్ మెంబర్ సావిత్రి, వరాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్



నవతెలంగాణ - సరూర్‌నగర్

విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ, వినయ విధేయతలు, దేశభక్తి నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ అన్నారు. ఆర్కేపురం భాష్యం లిటిల్ చాంప్స్ 12వ వార్షికోత్సవ వేడుకలు పల్లవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల సీఈవో చైతన్య, సీఎస్ఐ ఆర్ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్, జేడీఓ అంకమ్మరావు, ప్రిన్సిపల్ అప్పారావు, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ రచన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారిని సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఆటపాటలతో కూడిన కార్యక్రమాలు విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలకు పెన్నిధి సీఎం సహాయ నిధి పథకం

కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 12వ డివిజన్ మామిడిపల్లి గ్రామానికి చెందిన అద్దిల్ల పృథ్వీరాజ్ కు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సీఎం సహాయ నిధి పథకం నుంచి రూ.36వేల రూపాయలను మంజూరు చేయించారు. ఆ చెక్కును విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు పృథ్వీ రాజ్ కుటుంబ సభ్యులకు 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందించేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్ నాయకులు, యాతం బాలరాజు యాదవ్ ,సురేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, మంకాల శ్రీశైలం, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

నవతెలంగాణ-ఉప్పల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రామంతపూర్ వాస్తవ్యురాలు 110 సంవత్సరాల మింగ శోభలి అనే వృద్ధురాలిని ఘనంగా సత్కరించారు. తర్వాత కార్పొరేటర్ మాట్లాడుతూ భూ ప్రపంచంలో మహిళా స్థానము అత్యున్నతమైనది, మహిళ లేనిది ఈ ప్రపంచమే ముందుకు సాగే ప్రసక్తే లేదు, కాబట్టి మహిళలు ప్రతి విషయంలో ముందు ఉండాలి అని, భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారు. అలాంటి స్త్రీమూర్తులు అందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజున జరుపుకోవాలని, మహిళ దినోత్సవం స్ఫూర్తిని ప్రతిరోజు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో జ్యోతిరావు పూలే సేవా సంఘం కార్యదర్శి అనిల్ కుమార్, మహమూద్ బిబి, ముత్తినేని జగదీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి కార్పొరేటర్ : బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్లోని వార్డు కార్యాలయంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుభద్ర మరియు డివిజన్ మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొ రేటర్ బన్నాల గీతా ప్రవీణ్ హాజరైనారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎక్కడ మహిళలు పూజింపబడుతారో అక్కడ దేవతలు నివసిస్తారని, సృష్టిలో మహిళలు లేనిదే ఈ సృష్టి లేదని, ప్రతి మగాడి విజయం వెనుక ఆడవారి కృషి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మహిళా నాయకురాలు సరిత, ఎండలు, శైనాజ్, లక్ష్మీ, ఉమా, సత్యవతి, విజయలక్ష్మి, మొదలగువారు పాల్గొన్నారు.

వృద్ధులకు మానవతా హృదయంతో సేవ చేయాలి

కార్పొరేటర్ సునీత శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలోని వృద్దాప్యం లో ఉన్న మహిళలకు మానవ తా హృదయంతో సేవ చేయా లని కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధ వారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్గుల్ గ్రామంలోని 9వ డివిజన్‌లో హరిశ్చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అశ్రమంలో మహిళావృద్ధులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, బంగారు అనిత ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు కేక్ కట్ చేసి వారికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు మానవతా హృదయంతో పలు సేవా కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వృద్దులు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బుధవారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ముఖ్యఅతిథిగా దుండిగల్ తాసిల్దార్ పద్మప్రి ప్రియా , మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణలు హాజరై మహిళలందరికీ మహిళ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, మున్సిపల్ మహిళా బిల్ కలెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లు, రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

చలసాని భారతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కేటీఆర్ కాలనీ, బాలాజీ హిల్స్ కాలనీ లో చలసాని భారతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గురుడు శ్రీలత, నళిని అడుసుమిల్లి, మాధవి, లత బొట్ల, పద్మ, శిరీష, శోభ, సరళ, కుమారి,రేఖ రాజు, ఇతర ముఖ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు రాణించాలి

నవతెలంగాణ - కూకట్ పల్లి

మహిళా దినోత్సవం, హెూలీ పండుగను పురస్కరించుకొని కూకట్ పల్లి ఓమ్ని హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ తెలంగాణఅడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లిరాజేశ్వరరావు, హీరో సుమన్‌లు హాజరై వివిధ రంగాల్లో ఉన్న మహిళలను మహిళ వైద్య సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేష్ డాక్టర్ మంజునాథ్ హరినాథ్, సురేష్, కష్ణప్రియ, సాజిదా, శిరీష, నాగేశ్వరి, నాగమణి, వైద్య సిబ్బంది మహిళా పోలీసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం షాపూర్ నగర్ లోని ఎంజేఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విభిన్న రంగాలలో సేవలందిస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ మహిళా ఆత్మస్థైర్యంతో ఎంతటి ఒడిదుడుకులు ఎదురైన వాటిని ఎదుర్కొంటూ ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని సమాన ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. మహిళల రక్షణ అభ్యు న్నతి కోసం సీఎం



కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పా రు. అనంతరం నియోజకవర్గం లోని 150 మంది మహిళా డాక్టర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎం లు, ఫార్మాసిస్ట్ లు , ఎల్టీలు, ఆశా వర్కర్లు, అటెండర్ లను చింతల్ లోని తన కార్యాలయం వద్ద ఘనంగా శాలువలతో సత్కరించి మొమెంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కార పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అనేక సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గారాణి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను బుధవారం కాంగ్రెస్ వివేకానంద నగర్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా జరిపేటి జైపాల్, పీసీసీ డెలిగేట్ వి.వి.వి.ఎస్. ఎన్. చౌదరిలు విచ్చేశారు. పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గారాణి, రఘు నందన్ రెడ్డి, భాషి పాక నాగమణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూర్యా ప్రకాష్, దండే శ్రీను, భాష్పాక యాదగిరి, మణెమ్మ, మూకయ్య, నాగుల మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎస్ఎల్‌జీ ఆస్పత్రి మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత బీఎండీ (బోన్ మినరల్ డెన్సిటీ) స్కాన్ సదుపాయాన్ని ప్రారంభించింది. ఆస్పత్రి ప్రాంగణంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. 40 ఏండ్లు దాటిన తర్వాత మహిళల్లో ఎముకల సాంద్రత కొంత తగ్గే ప్రమాదం ఉంటుందని, దాన్ని అలాగే వదిలేస్తే బోలు ఎముకల వ్యాధి (ఆస్టియోపోరోసిస్)కు దారితీసి సమస్య తీవ్రతరం అవుతుందని తెలిపారు. అందువల్ల 40 ఏండ్లు దాటిన ప్రతి మహిళ కనీసం ఏడాదికోసారి తప్పనిసరిగా బీఎండీ స్కాన్ చేయించుకుని, తమ ఎముకల పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుకగా ఎస్ఎల్‌జీ ఆస్పత్రి యాజమాన్యం ఈ స్కానింగ్‌ను ఉచితంగా అందించడం ఈ ప్రాంతంలోని మహిళలకు పెద్ద వరమని ఆమె తెలిపారు. ఆస్పత్రి చైర్మెన్ దండు శివరామరాజు మాట్లాడుతూ అన్నిరంగాల్లో ముందంజలో ఉంటున్న మహిళలు ఒకవైపు ఇంటి బాధ్యతలు, మరోవైపు వత్తిజీవితంతో సతమతం అవుతూ, తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వారి సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం, వారు తమ ఆరోగ్యం గురించి మరింత జాగ్రత్త వహించేల ప్రోత్సహించడానికి తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో మహిళలందరికీ ఉచితంగా బీఎండీ స్కాన్ చేస్తున్నామని తెలిపారు.సీఓఓ నాగకుమార్, ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ శిరీష, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ డి.వి. సంధ్య, కన్సల్టెంట్ న్యూరాలజిస్టు డాక్టర్ స్రవంతి, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టరర్ డి.వి. దీప్తి, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో శక్తివంతంగా ఎదగాలి

నవతెలంగాణ-బాలానగర్



ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం చైర్మన్ సతీష్ రానా ఆధ్వర్యంలో సంఘం కార్యాల యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళ మూర్తులైన మచ్చ అనిత, వంగల యాదమ్మ, రేణుక, చంద్ర కుమారి, వాణి, శ్వేత, యాదమ్మ, నక్క రేణుక ,యశోదలను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సతీష్ రానా మాట్లాడుతూ స్త్రీల గొప్పతనం, వారిత్యాగం, ఓపిక, నేర్పరి తనం గూర్చి గురించి వివరించారు. స్త్రీలు ఒక తల్లిగా, భార్యగా, అక్కగా, అత్తగా, చెల్లిగా, వదినగా పిన్నిగా ఎన్నో పాత్రలను పోషిస్తూ అన్ని రంగాలలో రాణిస్తూ మనకు కావలనవి చేసిపెడుతూ సమయంతో పరుగులు తీస్తూన్న మహిళలకు వందనమన్నారు. సావిత్రిబాయి పూలే ఒక స్త్రీగా బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించాలని గడపగడప తొక్కి విద్యను బోధించిన ఘనత ఒక మహిళదేనని, హక్కుల కోసం పోరాటం చేస్తూ రాష్ట్రం కోసం త్యాగం చేసి ఆనాడు రజాకారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి చాకలి ఐలమ్మ తిరుగుబాటుతనాన్ని నేర్పిందన్నారు. అట్టడుగు వర్గాల అభివద్ధి కోసం రాజ్యాంగాన్ని నిర్మించిన మహానుభావుడు అంబేద్కర్ సతీమణి రమాబాయి తన పిల్లలని త్యాగం చేసి దేశంలో నివసిస్తున్న వెనుకబడిన తరగతుల కోసం తపించిన తల్లి ఒక స్త్రీ అన్నారు. వారి త్యాగాన్ని మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మర్రి కిషన్ , గజ్జల సదానంద్, గజ్జల నగేష్, చీటకోరు నరేష్, హరిబాబు, కష్ణ, కిరణ్, శ్యామ్, మధు, వడ్డీ రాజు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసినప్పుడే సమాజం పురోభివద్ధి చెందుతుందని బీఆర్ఎస్ రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు, ఆదర్శనగర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, ఏర్వ శంకరయ్య అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ పరిధి ఆదర్శనగర్‌లోని ఆడిటోరియం హాల్లో కమిటీ మహిళా డైరెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ మహిళా కార్మికులను, వివిధ రంగాలలో సేవలందించినందుకు గాను శాలువాతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఇంటిని సక్రమంగా నడిపే మహి మ ఉందని, అది వారికే సాధ్యమన్నారు. డివిజన్‌లో గత కొన్నేండ్లుగా తోచినంతలో సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవలు విస్తతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు దుర్గ, నాంచారమ్మ, ఆంజనేయులు కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కటకం జయరాం, మహిళా నాయకురాలు దుర్గ భవాని జయప్రద రెడ్డి, చంద్ర లీల, డివిజన్ ఎస్ఎఫ్ఏ వంగాల గణేష్ ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలో మహిళా పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు

నవతెలంగాణ - బాలానగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలాన గర్ పారిశ్రామిక వాడలోని ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాల యంలో బుధవారం మహిళా వ్యవస్థాపకతపై ఒక-రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దాదాపు 90 మంది మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి. చంద్రశేఖర్ మహిళా పారిశ్రామికవేత్తలందరికీ స్వాగతం పలికి, శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈల ప్రమోషన్, అభివద్ధి కోసం మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వివిధ కార్యక్రమాల విధానాల గురించి మహిళా పారిశ్రామి కవేత్తల కోసం ప్రత్యేకంగా నిర్దేశించిన వివిధ కార్యక్రమాలు, పథకాల్లో మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్, క్లస్టర్ డెవలప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, క్రెడిట్ ఫెసిలిటేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ మొదలైన స్కీమ్‌ల గూర్చి వివరించారు. పోర్టల్ కింద రిజిస్టర్ చేసుకోవాలనుకునే వారికి అవసరమైన హ్యాండ్‌హెూల్డింగ్ సపోర్టింగ్ అందిస్తామన్నారు. అనంతరం సైబర్ క్రైమ్స్ అసిస్టెంట్ కమిషనర్ సిరి కేవీఎం ప్రసాద్ మాట్లాడుతూ సైబర్ భద్రత కోసం తీసుకోవలసిన వివిధ చర్యలు, జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. హ్యాకింగ్, ఈమెయిల్ ఐడీలను రక్షించడం, యూజర్ ఐడీలు, డేటా సిస్టమ్‌లను అప్‌డేట్ చేయడం, ఫైర్‌వాల్ అప్‌గ్రేడేషన్, ఫిషింగ్, మాల్వేర్‌లు, వాట్సాప్ డీపీ మోసాలు మొదలైన వాటి గురించి వివరించారు. భద్రత కోసం సైబర్ నేరాల నుండి ఆపదలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జె. కల్పన మాట్లాడుతూ జీఎస్టీ నమోదు, ప్రయోజనాల గూర్చి వివరిస్తూ ఒకే దేశం, ఒకే పన్ను బహుళ పన్నులను తగ్గించడంతో పాటు పన్ను రేట్లను తగ్గించడంలో సహాయపడిందన్నారు. కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ కనిమొళి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తల ప్రయోజన ాల కోసం వివిధ పథకాలను, డిజిటల్ చెల్లింపు ప్రక్రియలో మహిళా వికాస్ పథకం, వత్తి నిపుణుల కోసం పథకాలు, ఎంఎస్ఎంఈ వాహన్ పథకం వంటి తదితర పథకాలను రాష్ట్ర, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను అమలు చేయడంలో కెనరా బ్యాంక్ అగ్రగామిగా ఉందన్నారు. డిజిటల్ చెల్లింపు పద్ధతుల ప్రయోజనాలు వ్యవస్థాపకులకు తక్షణ నగదు ప్రవాహం, ఖర్చు ప్రభావం, తక్కువ రిస్క్ మొదలైన వాటిలో సహాయపడుతుందన్నారు. అదేవిధంగా ఆధారిత జిఎస్‌టి రిటర్న్ బ్యాంకులు వ్యవసా ధపకులకు అవసరమైన తక్షణ రుణ సహాయాన్ని అందించగలవన్నారు. రంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రకాష్, మహిళా ఎన్విజన్ కౌన్సిల్ వ్యవస్థాపక డైరెక్టర్ తోట ప్రవీణ, వేణుగోపాల్ భగవాన్, ఆర్. నరసింహ మూర్తి, బి. రవి వర్మ, హైకోర్టు న్యాయవాది కె. భార్గవి, ఎంఎస్ఎంఈ డిఎఫ్ఓ జీఎస్. బిష్త్, ఎం.వి. సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే కనుసన్నల్లోనే కబ్జాలకు పునాది'

నవతెలంగాణ - కూకట్‌పల్లి



బీఆర్ఎస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం అంతకంతకు పెరుగుతోంది, కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణారావు ఆదివారం కార్యకర్తల సమావేశంలో భాగంగా కూకట్ పల్లి స్థానిక బీజేపీ నేతలపై భూకబ్జాలకు సంబంధించిన పలు ఆరోపణలు చేశారు. దాంతో కూకట్ పల్లి లోని రాజకీయాలు అమాంతం వేడెక్కా యి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో భూకబ్జాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కట్టడాలు శాసనసభ్యుడి ప్రమేయం లేకుండా జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ఒకవేళ బీజేపీ నేతలుకబ్జాలకు పాల్పడుతుంటే అధికారంలో ఉన్న మీరు. శాసనసభ్యులుగా ఉన్న మీరు ఎందుకు ఇంతవరకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అతిపెద్ద ఓటర్ల సంఖ్యగల కూకట్ పల్లి నియోజక వర్గానికి శాసనసభ్యులుగా ఉన్న మీరు ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం మీ స్థాయిని దిగజార్చు కోవడమేనన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, బీజేపీ నేతలపై ఆరోపణలను చేయడం సరికాదన్నారు. కబ్జాలు, అక్రమ కట్టడాలు ఎమ్మెల్యే ప్రమేయంతో జరుగుతున్నాయని నిరూపిస్తామని తెలిపారు. బిజెపి నేతలపై మీరంటున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలన్నారు. సూర్య ప్రకాష్ రావు, సూర్య రావు, వడ్డేపల్లి రాజు, శ్రీకర్ రావు, డివిజన్ ప్రెసిడెంట్స్ పాల్గొన్నారు.

హెూలీ సంబరాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్



హెూలీ సందర్భంగా నగరంలోని పలు చోట్ల నిర్వహించిన వేడుకలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. మొండా మార్కెట్ డివిజన్ బండి మెట్‌లో బ్రస్లీప్ పార్టీ నాయకులు నాగులు ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకలలో పాల్గొన్న మంత్రికి రంగులతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పీవీ మార్గ్‌లోని పీపుల్స్ ప్లాజా, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్ లలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డ్యాన్స్ లు చేస్తూ ఎంతో సందడి చేశారు

బాపూజీనగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్..



బోయినపల్లి కంటోన్మెంట్ బోర్డ్ 1వ వార్డులోని బాపూజీనగర్‌లో బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అద్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భాంగా పలు ఆటలపోటీలు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగ పాల్గొన్న జంపన్న ప్రతాప్ కోడలు లావణ్య మహిళలతో కేక్ కట్ చేయించారు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు అంతరం ఆటలపొట్లాలలో విజేతలుగా నిలిచినా మహిళలకు ఆమె బహుమతులను అందజేసి అభినదించారు కార్యక్రమం లో , అనూష ,కష్ణవేణి ,చిలుక లక్ష్మి , ఇంద్ర,లక్ష్మి , సరితా, తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-మల్కాజ్‌గిరి

వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు తలనొప్పిగా మారిన వ్యక్తిని చివరకు కటకటాలకు పంపిన సంఘటన మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడ నాగార్జున కాలనీకి చెందిన పంబాల నాగరాజు అలియాస్ రాజు ఈ నెల 5న రాత్రి హనుమాన్ నగర్‌లో ఆటోను ఎత్తుకెళ్లాడు. ఆటో యజమాని షేక్ ఇబ్రహీం తండ్రి దరేష్ అలీ మల్కాజ్‌గిరి పోలీసులకు పిర్యాదు చేశాడు పోలీసులు దర్యాప్తు ప్రారంభించి అనుమానం ఉన్న వ్యక్తి నాగరాజును అదుపులోకి తీసుకోని విచారించగా ఆటోరిక్షాతో పాటు మరో 5 బైకులను చోరి చేసినట్టు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నాగరాజు కుటుంబం ఆర్థిక సంక్షోభంలో కూరుకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. 7వ తరగతి వరకు చదువుకున్న ఇతను జులాయిగా తిరుగుతూ గుట్కా, గంజాయి, సిగరెట్లు, మందుకు బానిసగా మారి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తొందరగా కేసును ఛేదించిన పోలీసులను, సిఐ రవికుమార్‌ను సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు.

'మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి'

నవతెలంగాణ-కాప్రా



మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు వారు హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని, అభివధి చెందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం "ఆరోగ్య మహిళ అనే పథకం" ప్రవేశపెట్టిందని,అన్ని రకాల స్క్రీనింగ్ టెస్టులు చేస్తుందని,ఈ అవకాశాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ,ప్రభుదాస్ , పన్నాల దేవేందర్ రెడ్డి ,శాంతి సాయి జెన్ శేఖర్ , డీసీ శంకర్ ,కుషాయిగూడ ఎస్సై షఫీ ,మహిళ సంఘాల నాయకులు,ఆర్పీలు,సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న తుంగ ఇందిరా

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉత్తమ అవార్డును కీసర మండలం , భోగారం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ తుంగ ఇందిర అందుకున్నారు. నగరం లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా రూ.లక్ష చొప్పున నగదు పురస్కారాన్ని అందుకున్నారు. మాత శిశువు సంరక్షణ ఆరోగ్య కార్యక్రమంలో తన సేవలు గణనీయమని గుర్తించి అవార్డు రావడం చాలా సంతోషమని ఇందిరా అన్నారు.పోషణ అభియాన్ కింద 2019 వ సంవత్సరంలో బెస్ట్ ఫీల్డ్ లెవెల్ ఏఎన్ఎం గా జాతీయ అవార్డు పొంది రు. 50,000 నగదును కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా పుట్ల శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందలు తెలిపారన్నారు.

మేయర్, డిప్యూటి మేయర్‌కు సన్మానం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేయర్, డిప్యూటి మేయర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, మల్కాజ్‌గిరి కార్పోరేటర్ శ్రావణ్ పాల్గొని మాట్లాడారు. క్లారాజాట్కిన్, రోజా లక్సెంబర్గ్‌ల కృషి ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అన్నారు. కనీసం ఒక్కరోజైనా సమాజం అంతా మహిళల స్థితి,గతుల గురించి మాట్లాడుతున్నారంటే ఆ క్రెడిట్ అంతా వారికి చెందుతుందన్నారు. మహిళలు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి హక్కులకై ముందుకు రావాలని కోరారు.రానున్న ఎండాకాలంలో వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి కుక్కలకు, పక్షులకు ఆవులకు వాటి దాహార్థిని తీర్చేందుకు వాటర్ పాయింట్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వారికి వినతి పత్రం అందచేశారు.

చక్రిపురం చౌరస్తాలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ చక్రిపురం చౌరస్తాలో సాయిస్ ఫిట్నెస్ జిమ్ యజమాని కంసాని యాదిరెడ్డి మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిమ్‌లో శిక్షణ పొందుతున్న పలువురు మహిళలను సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మహిళా రక్షణ, మహిళా సాధికారిత, సమానత్వం కోసం ప్రతీ ఒక్కరు చర్చించుకోవాలని వివరించారు. మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక, క్రీడా తదితర రంగాల్లో ముందుకు సాగినప్పుడే సమాజం మరింత ప్రగతి పథంలో కొనసాగుతుందన్నారు. తమ జిమ్‌లో మహిళలు శిక్షణ పొందేందుకు ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిస్ ఫిట్నెస్ జిమ్ కోచ్‌లు నాగరాజు, కష్ణ, మహిళలు జాహ్నవి, నిహారిక, గీతిక, సోనీ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-బేగంపేట్

మహిళలు అని రంగాల్లో ముందుండాలని వారికి తగిన ప్రోత్సాహాలను అందిస్తే ఉన్నత స్థాయిలో ఉంటారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందకిషోర్ వ్యాస్ బిలాల్ అన్నారు. గోషామాయిల్‌లో తన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి మాట్లాడారు. మహిళలంటే ఎంత గౌరవం.. అని బీఆర్ఎస్ పార్టీ మహిళలను ఎంతో గౌరవిస్తుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు, బీఆర్ఎస్ నాయకుంాళ్లకు చీరలను పంపిణీ చేశారు. సరస్వతి, ప్రి

ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డికి మద్దతు ఇవ్వండి

- కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు

నంది కంటి శ్రీధర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి కి మద్దతు ఇవ్వండని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్ అన్నారు.బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్ రెడ్డి విజయం కోసం ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు అహర్నిశలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ఉపాధ్యాయ సమస్యలైన సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఇస్తామన్నారు. సరైన సమయానికి పిఆర్సి , డీఏలు ఇస్తూ ప్రతి నెలా ఒకటవ తారీఖున వేతనాలు ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తామని, పదోన్నతులు పునరుద్ధరించి ప్రతి ఒక్కరికి ప్రమోషన్స్ , బదిలీలు ప్రతి సంవత్సరం. నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఉద్యోగాన్ని ఆత్మ గౌరవాన్ని భంగం కలగకుండా కాంగ్రెస్ పార్టీ కాపాడు తుందని వివరించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, జీడి శ్రీనివాస్ గౌడ్, సీఎల్ యాదగిరి, యాదగిరి,ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,కార్యదర్శి సంతోష్ రెడ్డి,ఎన్ శ్రీనివాస్లు,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కురుమ సంఘం సభ్యులు

నవతెలంగాణ-కాప్రా



ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి నివాసంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఎన్. టి. ఆర్ నగర్ శ్రీ మల్లికార్జున స్వామి కురుమ సంఘం సభ్యులు కార్పొరేటర్ జేరి పోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి కాలనీ కురుమ సంఘం నూతన భవన నిర్మాణం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మొండి బీరప్ప కురుమ, కొత్త కేశవులు కురుమ, వెంకన్న, బాబు, రమేష్, ఆంజనేయులు ,తిరుపతి, బాలరాజు, మల్లేష్, లింగన్న, దాస్ గోపాల్, భీముడు, కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నార్త్ కమలానగర్‌లోని ఏపీఐఐసీ కాలనీలో ఇంటింటికి తిరిగి పార్టీ చేసిన అభివద్ధి గురించి వివరిస్తూ సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు నాగ భైరవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి దేవినేని శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ శివానంద, బొప్పన రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కమిటీ హాల్ నందు దత్త తెంగడి జాతీయ కార్మిక విద్య, అభివృద్ధి సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ టర్మ్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ హాజరయ్యారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే మహిళా సాధికారిత దృష్ట్యా మహిళల స్వయం ఉపాధికి సంబంధించి ఈ సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మహేష్ రావు, సుభాషిణి, స్వప్న, శ్రీలత, సొగ్ర ఫాతిమా, కాలనీ నుండి అధ్యక్షులు సుబ్బలక్ష్మీ , అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



మహిళ దినోత్సవం సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చర్లపల్లి చక్రిపురం చౌరస్తాలో జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందితో కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గిఫ్ట్ ప్యాకెట్ లు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-కాప్రా









కీసర మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ
మల్కాజిగిరి
గురువారం 09 మార్చి 2023

హెూలీ సంబరాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్



హెూలీ సందర్భంగా నగరంలోని పలు చోట్ల నిర్వహించిన వేడుకలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. మొండా మార్కెట్ డివిజన్ బండి మెట్‌లో బ్రస్లీప్ పార్టీ నాయకులు నాగులు ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకలలో పాల్గొన్న మంత్రికి రంగులతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పీవీ మార్గ్‌లోని పీపుల్స్ ప్లాజా, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్ లలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డ్యాన్స్ లు చేస్తూ ఎంతో సందడి చేశారు

బాపూజీనగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్..



బోయినపల్లి కంటోన్మెంట్ బోర్డ్ 1వ వార్డ్‌లోని బాపూజీనగర్‌లో బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అద్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భాంగా పలు ఆటలపోటీలు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగ పాల్గొన్న జంపన్న ప్రతాప్ కోడలు లావణ్య మహిళలతో కేక్ కట్ చేయించారు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు అంతరం ఆటలపొట్లాలలో విజేతలుగా నిలిచినా మహిళలకు ఆమె బహుమతులను అందజేసి అభినదించారు కార్యక్రమం లో , అనూష ,కష్ణవేణి ,చిలుక లక్ష్మి , ఇంద్ర,లక్ష్మి , సరితా, తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-జవహర్ నగర్



ఇంటి నుంచి ఆఫీసుకు వెళ్ళిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్‌లో ఈస్ట్ నందమూరి నగర్ లో ముక్క అండాలు కుమారుడు మహేందర్‌తో కలిసి నివసిస్తున్నారు. అండాలు రోజువారి పనులకు వెళ్తుండగా, మహేందర్ హైటెక్ సిటీలోని ఓ ప్రయివేటు కంపెనీలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. మహేందర్ గత నెల 21న ఇంటి నుంచి ఆఫీసుకు బయలుదేరి ఇంత వరకు తిరిగిరాలేదు. ఆఫీసులో, బంధు వుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు.తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింహా రెడ్డి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌ఎల్ ప్రాక్టీషనర్, డా. ఉష రాణి ఎన్జీవో పారిశ్రామికవేత్త, ఎందరో ప్రముఖులను ఇంటర్వ్యూ చేసిన సుజాత బూర్ల హాజరై మాట్లాడారు. తన 21 ఏండ్లకు ఒక ప్రయాణ లో అంగ వైకల్యానికి గురైనట్టు, ఎందరో వైద్యుల్ని సంప్రదించినా ప్రయాజనం లేదని, అప్పట్నుంచి ఇప్పటివరకు నడిచే స్థితి లో లేనన్నారు. అయితే అంగవైకల్యాన్ని లెక్క చేయకుండా తన పని తాను చేసుకుంటున్నానని తెలిపారు. ఆర్థిక స్థిరత్వమే తన ఉనికిని గుర్తిస్తుందని చెప్పారు. ఇద్దరు వ్యక్తులతో కుటీర పరిశ్రమ స్థాపించానని అది ఒక నెలలోనే 20 మందికి పని ఇచ్చే స్థాయికి చేరిందని చెప్పారు. ఇప్పుడు సేంద్రియ వ్యవసాయం మీద దృష్టి పెట్టానని తెలిపారు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తే ఎలాంటి అవరోధాలనైనా ఎదిరించగలమని తెలిపారు. అనంతరం డా.ఉష రాణి మాట్లాడుతూ మీ మీద మీకు గట్టి నమ్మకం ఉండాలన్నారు. తమ పిల్లల్ని సరైన విధంగా పెంచే శక్తి మహిళలకే ఉందని దాని ప్రభావం కనీసం పది తరాల వరకు ఉంటుందని తెలిపారు. నేటి సమాజంలో మహిళలు శారీరకంగా, మానసికంగా కూడా దఢంగా ఉండాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డా. ఎ మోహన్ బాబు మాట్లాడుతూ సుజాత లాంటి వారిని చూసి యువత స్ఫూర్తి పొందాలని, ఆత్మహత్యల వంటి ఆలోచనలు మనిషి మెదడులో నుంచి తీసివేయాలని చెప్పారు. ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం మహిళా సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె నర్సింహా రెడ్డి, కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె త్రిలోక్ రెడ్డి , సమన్వయకర్తలు ప్రొ.లక్ష్మీ, ప్రొ. కిరణ్మయి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డ్ ఉద్యమ ఉద్యమకారులకు కేటాయించాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు ఐదో వార్డ్ ఉద్యమకారులకు కేటాయించవలసిందిగా కోరారు మర్రి రాజశేఖర్ రెడ్డి అలాగే కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి కి కూడా విన్నపించుకున్నారు. కంటోన్మెంట్లో ఉద్యమకారులోకి కాదని కొత్త వారికి టికెట్ ఇవ్వద్దని రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఉద్యమకారుల్లో ఎవరికీ ఇచ్చిన అందరం కలిసికట్టుగా పని చేస్తామని పార్టీని గెలిపిస్తామ నీ వారు చెప్పారు ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ పెంటా శ్రీహరి బోయిన్పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ మహంకాళి శర్విన్ మరియు మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ ముదిరాజ్ సుబ్రహ్మణ్యస్వామి టెంపుల్ మాజీ చైర్మన్ రేపల్లె వెంకటేశ్వర్లు బోర్డ్ మెంబర్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

రాజశేఖర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబరాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం కార్యకర్తలు అభిమానులు నాయకులతో హెూలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు గులాలు జల్లి శుభాకాంక్షలు చెప్పారు. కార్యకర్తలు నాయకులు కూడా రాజశేఖర్ రెడ్డి కి బొట్టు పెట్టి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు చెక్కుల మహేశ్వర్ రెడ్డి, ముప్పిడి మధుకర్, ప్రవీణ్, రాజా సింగ్ తో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



బీజేపీలోకి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్యాంసన్ రాజు బీజేపీలో చేరారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. సరైన నాయకత్వం లేక క్యాడర్ నిరుత్సాహంతో ఉన్నారని తెలిపారు. కంటోన్మెంట్ రెండో వార్డు నుంచి బీజేపీ తరపున తన భార్యా పద్మను బరిలో నిలపనున్నట్టు చెప్పారు.

ప్రతి మహిళా మొక్కలు నాటాలి: ప్రియాంక వర్గీస్

నవతెలంగాణ-నాచారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీ మహిళ మొక్కలు నాటాలని ఐఎఫ్ఎస్ అధికారి, ప్రత్యేక డిప్యూటీ ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిని ప్రియాంక వర్గీస్ అన్నారు. నాచారం స్నేహపురి సెయింట్ పాయిస్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాయిస్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల



కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ ఆల్ఫోనేస, డీన్ అకాడమిక్స్ అండ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ అని సునీల్, హెచ్ ఓ డి సోషల్ సైన్స్ విభాగం మాలతి, వివిధ విభాగాల హెచ్వోడీస్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

స్త్రీ లేనిదే మానవ జన్మ లేదు : కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ- నేరేడ్ మెట్



స్త్రీ లేనిదే మానవ జన్మ లేదని మహిళ శక్తి అనంతమని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. వినాయకనగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీ కమ్యూనిటీ హాల్ లో వినాయక నగర్ సంతోషి మా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్వాహ కులు, కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపా రు.అనంతరం అన్నదాన కార్యక్ర మం లో ఆమె పాల్గొన్నారు. ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్,కమ్యూనిటీ ఆర్గనైజర్ రాములు, మల్కాజిగిరి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు బొమ్మిడి అరుంధతి,రిసోర్స్ పర్సన్ పావని,రాధ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : కార్పొరేటర్ శాంతి



నవతెలంగాణ-నాచారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతినీ నాచారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా ఆర్థికంగా మహిళల ఎదుగుదలకు తోడ్పాటునందించారని అన్నారు. నాచారం అభివృద్ధి ప్రదాత కార్పొరేటర్ శాంతి కృషి గణనీయమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మార్కెట్ లక్ష్మణ్, గద్ద యుగంధర్, కట్ట బుచ్చి గౌడ్, శ్రీరాం సత్యనారాయణ, చంద్రశేఖర్, సుగుణాకర్ రావు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ లో......బీజేపీ నాయకురాలు సబిత యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా మణులను ఘనంగా సత్కరించారు.

బాలమణి ఆధ్వర్యంలో..... సృష్టికి మూలం మహిళ సహకారం లేనిది సమాజం ముందుకు సాగదని బీఆర్ఎస్ మహిళా నాయకురాలు బాలమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాచారంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళా మణులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



మరకత లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- నేరేడ్ మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడలో శ్రీ మరకత లక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం స్వామి వారికి ఆలయ వ్యవస్థాపకుడు మోత్కూర్ సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 తేదీన సంకష్ట హర చతుర్థి రోజున పూజలో పాల్గొనదలచిన వారు, తమ గోత్రనామాలను ముందుగానే ఆలయంలో నమోదు చేసుకోవాలని భక్తులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు అందజేస్తానని ఆయన తెలియజేశారు

శ్మశాన వాటిక నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర గ్రామ పంచాయితీ పరిధిలో స్మశాన వాటిక అభివృద్ధి కోసం కో-ఆప్షన్ మెంబరు వస్తురూపేణ రూ. 5 లక్షల విలువ గల సామాగ్రి (ఇసుక, కంకర, సిమెంట్, గ్రానైట్) రూపంలో (దాత) ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కీసర లో బీజేపీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కీసర గ్రామంలో ఎంత అవనీతి జరిగిన మాకేం తెలువదు, మాకేం సంబంధం లేదు. అన్నట్టు, అవినీతి పై పలుమార్లు విన్నవించిన నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా, మండల ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు అవినీతిలో ఎవరి వాటా ఎంత. అన్నట్టుగా పంచుకోవడానికి సరిపోతున్నారని ఆరోపించారు.. సర్పంచ్ వారి స్వంత ఇంటి నిర్మాణానికి వాడుకున్నారని 2వ వార్డు సభ్యుడు ప్రదీప్ కుమార్ ఆరోపణ చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ , ఎంపీపీ , వైస్ ఎంపీపీ , చొరవ తీసుకొని కీసర గ్రామ ప్రజల సమక్షంలో బహిరంగ చర్చ జరిపి 24 గంటల్లో వాస్తవాలను తెలియజేయాలన్నారు. వాస్తవం ఉంటే ప్రజల సమక్షంలో వారిని పదవుల నుండి తొలగించాలని లేని పక్షంలో మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు.

మహిళా దినోత్సవ వేడుకలు..

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం శ్రీ గాయత్రి బ్రహ్మ సేవా సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో.... సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని, కుత్బుల్లాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ నిర్మల ను శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం సభ్యులు డివిజన్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ... మహిళలు అన్ని విధాలుగా, అన్ని రంగాలలో ఎదురులేని శక్తిగా రాణిస్తున్నారని అన్నారు. మహిళలు కరోనా వంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిధులు నిర్వహించి అనేక సేవలు అందించడం అభినంద నీయమని కొనియాడారు. బ్రాహ్మణులు పురోహితమే కాదు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. బ్రాహ్మణ మహిళలకు స్వీట్ బాక్స్ అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, శ్రీ గాయత్రి బ్రహ్మ సేవా సంఘం సలహాదారులు విలేకరి సర్వేపల్లి రమేష్ కుమార్, కష్ణమోహన్, మహిళా విభాగ ప్రతినిధులు మాలతి, రేఖ జ్యోతి , లక్ష్మి కుమారి, గీత, సుబ్బలక్ష్మి, రుచిత, రాధిక, నాగరాణి, కష్ణవేణి ,నవనీత ,తేజస్విని, నీలిమ ,ఉమాదేవి, డివిజన్ మహిళ నాయకురాలు మంగ, పద్మావతి, రాంబాబు, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ కాలనీ మహిళా మండలి నూతన కమిటీ ఏర్పాటు





నవతెలంగాణ - సరూర్‌నగర్

సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ మహిళా మండలి నూతన కమిటీని కాలనీ కమిటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అధ్యక్షురాలిగా కల్వకుంట్ల మమత, ప్రధాన కార్యదర్శిగా తోడేటి సరిత, కోశాధికారిగా అడ్డు నిత్య ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వక్కలంక అన్నపూర్ణ, కామినేని రామలక్ష్మి, వీరవల్లి జ్యోతి, సంయుక్త కార్యదర్శులుగా పన్నాడి సునీత, తడకల రాధిక, వాణి, కార్యనిర్వాహక కార్యదర్శిగా సుగురు సంధ్య, సభ్యులుగా పద్మ ,శిరీష, రమాదేవి, పద్మ, సూర్య కళ, రజిని, శ్రీలక్ష్మి, వనితా రెడ్డి, రచన, గీతా, మాధవి, దీప, విజయ లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ మహిళా సమస్యలపై తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ బీరప్ప గడ్డ పార్కు నందు, ఎస్.సుభద్ర జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఈరోజు మహిళలకు గుర్తింపు వచ్చిన రోజు అని, మహిళల సమస్యలని, హక్కులని కాపాడే విధంగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పునుకోవాలని ఆయన కోరారు. నేటికీ వృత్తులు చేసుకొని జీవిస్తున్నటువంటి మహిళల్లోకానికి కనీస వేతనాలు రావడం లేదని, శ్రమకు తగ్గ ఫలితం, లేక వెట్టిచాకిరి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లల్లో పనులు చేసే మహిళలు లైంగిక వేధింపులు, అత్యాచారాలు గురవుతున్నారని, ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్, నీలమ్మ, కళ, లావణ్య రజిత, మల్లమ్మ, చంద్రకళ సావిత్రి ,సోమలక్ష్మి, సంధ్య అనూష, మమత ,విజయ జయలక్ష్మి ,రజిత, శ్రావణి , శ్వేత కృష్ణవేణి , బాలమ్మ శశికళ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి

నవతెలంగాణ - సరూర్‌నగర్

మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.శ్రీదేవి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శివాని మహిళ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ.శ్రీదేవి హాజరై మాట్లాడుతూ ఉన్నత విలువలతో ఉన్నతంగా ఆలోచించి ఉన్నత స్థానాల్లో చేరుకోవాలన్నారు. మన భారతదేశానికి సేవ చేస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌ను మీరందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని తెలియజేశారు. మహిళలు ప్రపంచంలో ఉన్న అన్ని ముఖ్య రంగాలలో ప్రధాన స్థానాల్లో సేవలను అందించడం మనకు చాలా గర్వకారణమని తెలియజేశారు. చదువుతోపాటు సెల్ఫ్ డిఫెన్స్ తప్పనిసరిగా నేర్చుకొని మనను మనను రక్షించుకోవాలని మహిళా విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి, మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.అనిత, అధ్యాపక బృందం, మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజల సొమ్మును ఆదానికి దోచిపెడుతున్న మోడీ గద్దె దిగాలి

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

కష్టపడి దాచుకున్న ప్రజల సొమ్మును అప్పనంగా ఆదానికి దోచుపెడుతున్న ప్రధానమంత్రి మోడీ వెంటనే గద్దె దిగాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఎల్ఐసి ఎస్‌బీఐ సంస్థల్లో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును ఆదానికి సంస్థలు కొల్లగొట్టటాన్ని నిరసనగా బాలాపూర్ చౌరస్తాలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్ఐసి, ఎస్‌బిఐ, పిఎస్‌యులు మన దేశానికి గర్వకారణమని, కోట్లాది మంది భారతీయులు కష్టపడి సంపాదించిన డబ్బుతో నిర్మించబడ్డాయని అన్నారు. అలాంటి గొప్ప ప్రభుత్వ రంగ సంస్థలను తన ప్రాణ స్నేహితుడికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌లో ఎల్ఐసి, ఎస్‌బిఐ మరియు ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులను బలవంతంగా



పెట్టుబడి పెట్టేలా చేసిందని తెలిపారు. ఎల్ఐసి అదానీ గ్రూప్‌లో భారీ పెట్టుబడులు 39 కోట్ల మంది పాలసీ దారులు రూ.33,060 కోట్లు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇతర భారతీయ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు భారీ మొత్తంలో రుణాలు ఇచ్చాయన్నారు. భారతీయ బ్యాంకులకు అదానీ గ్రూప్ సుమారు రూ.80,000 కోట్లు బకాయి పడింది. అదే సామాన్య ప్రజలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులకు పదివేల రుణమున్న బ్యాంకులో వారి నడ్డి విడిచి మరీ వసూలు చేస్తారు కానీ, ఇలా కోట్లకు కోట్లు ఎగగొట్టి బడా వ్యాపారవేత్తలను ఎందుకు వదిలేస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ పాలనలో జీఎస్‌టి అని చెప్పి ప్రజలపై భారం మోపుతూ నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, వీటన్నింటికీ ఆకాశం పైకి ధరలను పెంచడం జరిగిందని విమర్శించారు. ఆదాని సంస్థల ద్వారా నష్టపోయిన ఎల్ఐసి ఎస్‌బీఐ సొమ్మును తిరిగి ఆదాని నుండి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ ఎల్మెటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి, చిగురింత నరసింహ రెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ బంగారు బాబు, రాజ్ కుమార్, మీర్‌పేట్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేటర్లు చల్లా బాల్రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బడంగ్ పేట్ కార్పొరేటర్లు మనోహర్, బాలు నాయక్, జైహింద్, దర్శన్, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రంలో మహిళపై జరుగుతున్న అరాచకాలు, అఘాత్యాలు అరికట్టాలి

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ



నవతెలంగాణ - సరూర్‌నగర్

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలు, అఘాత్యాలు అరికట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రంగారెడ్డి జిల్లాఎడమ మోహన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమలపాకల హర్షలత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని బీజేర్ భవన్ వద్ద ఉన్న తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో మహిళ సాధికారత సమానత్వం పోరాటం చేస్తామని తెలిపారు.. మహిళా హక్కుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఉద్యమిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణ, శిరీష చౌదరి, శకుంతల, లక్ష్మి, సునీత్, చైతన్య, నిర్మల రెడ్డి, హజ్రా తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు ఘన సన్మానం

బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ సామా స్వప్న సుందర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్‌నగర్

యాకూత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు అన్ని రంగాల్లో రాణించాలని అభివృద్ధితో పాటు విద్య వైద్య ఆరోగ్య అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందితే తమ కుటుంబాలను పోషణ పరిరక్షణ ప్రపంచ దేశాల్లోని ముందు ఉండాలన్నారు. ప్రతి ఆడపడుచు విద్య సమాజంలోని ఉజ్వల భవిష్యత్ రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే విద్యావంతురాలు వివేకంతో తమ హక్కులను సంపాదించినప్పుడే పురుషులతో సమానం అన్నిరంగాల్లో రాణించాలని గుర్తుచేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలు మహిళల ఉత్సవం ఆనందంగా ప్రతి వ్యవస్థలో సమానత్వం ఉండాలని అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల్లోని స్త్రీ మూర్తికి ఎంత గౌరవం దక్కింది పేర్కొన్నారు. రాజ్యాంగం సమానత్వం హక్కు కల్పించినప్పుడే ప్రతి మహిళా అభివృద్ధి తన పోషణ పరిరక్షణ ఆర్థిక సామాజిక రాజకీయంగా అభివృద్ధిలో పోటీ తత్వం ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ కార్మికులు, జీహెచ్ఎంసి అధికారులు, మహిళలు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



దినచర్యలో మహిళల పాత్ర కీలకం

అడిషనల్ డైరెక్టర్ జనరల్ జనార్ధన్ ప్రసాద్





నవతెలంగాణ-నాగోల్

రోజువారి పనులలో మహిళల పాత్ర ప్రధాన కీలకమని సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ మరియు హెచ్ఓడి జనార్ధన్ ప్రసాద్ అన్నారు. గడిచిన ఎనిమిది రోజులుగా నాగోల్ డివిజన్లోని బండ్లగూడలో గల జీఎస్ఐ దక్షిణ ప్రాంత కార్యాలయంలోని కాకతీయ సమావేశం మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ ముగింపు కార్యక్రమానికి ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నారని, ఇంకా ముందుకు వెళ్లాలని అన్నారు. మహిళలకు పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడిజిలు ఎస్కే త్రిపాఠి, ఎస్ఎన్ మహాపాత్ర, అన్షు మాను ఆచార్య, ఆర్.పి. నాగర్, ఆదర్ల మహేష్, మధిర సత్యనారాయణ ,సుజాతలతో పాటు పలు అధికారులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ గుండె పోటుతో మృతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్‌లోని చౌహన్ ఆసుపత్రిలో మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శశికాంత్ నాయక్ తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ నిన్న రాత్రి గుండెపోటుతో ఆసుపత్రిలో చేరి బుధవారం ఉదయం మృతి చెందిన విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మృతదేహానికి పూల మాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఝాన్సీ లక్ష్మీ బాయి పురస్కారాలు ప్రదానోత్సవం

నవతెలంగాణ-కల్చరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా దర్బార్ నిర్వహణలో శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై ఝాన్సీ లక్ష్మీబాయి పురస్కారాలు ప్రదనోత్సవ్ వైభవంగా జరిగింది. వాసవి గ్రూప్ నిర్వాహకులు విజయ కుమార్, వెంకటేశ్వరరావు, వైద్యులు నరేంద్ర కుమార్, ఎన్.ఎస్.ఎస్.రెడ్డి చక్రపాణి గాయణులు శశి కళ, సురేఖ, విజయ లక్ష్మిలు పాల్గొని పురస్కరాలు అందుకొన్న వారు వారి రంగాల్లో ఉన్నతులు అని అభినందించారు. పురస్కారాలు అందుకొన్న వారిలో నటి సన, వేణు వాయిద్య నిపుణులు జయప్రద, వ్యాఖ్యాతి ఆశాలత, న్యాయవాది శ్రీదేవి, బాక్సింగ్ ఛాంపియన్ దివ్య తదితరులు ఉన్నారు.

